మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను


Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, గురువారం 04-06-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 231 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నాడు-నేడు దేశ చరిత్రలోనే నిలిచిపోతుంది..

- నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు
- గవర్నమెంటు స్కూళ్లలో సమూల మార్పులకు శ్రీకారం

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి: విద్యా రంగంలో నాడు-నేడు కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. నాడునేడులో భాగంగా స్కూళ్లలో ఏర్పాటు చేయనున్న సదుపా యాలను ఆయన పరిశీలించి, అందుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గవర్నమెంటు స్కూళ్లలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతూ చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫర్నీచర్ ఏర్పాటు చేయడమే కాదు, వాటి నిర్వహణ కూడా ఎంతో ముఖ్యమన్న ఆయన పలు సూచనలు చేశారు. పిల్లలకు రెండు రకాలుగా ఉపయోగపడే బల్లలు,

తరువాయి 2లో..

## గిరిజనుల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు
- పాడేరులో వైద్య కళాశాలకు రూ.400 కోట్లు విడుదల
- ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి అత్యధిక ప్రాధాన్యత
- ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖమంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్



వార్త 8లో..



సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను వేగవంతం చేయడానికి, తక్కువ వడ్డీకి రూ.3 లక్షల కోట్లు కేటాయించడం జరిగింది. మీరు మీ సమీప బ్యాంకు వద్ద లేదా పోర్టల్ లో రుణం కోసం సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు.
- రుణాల కోసం సెక్యూరిటీ అవసరం లేదు. రుణాల మీద భారత ప్రభుత్వం 100 శాతం హామీ ఇస్తోంది.
- ప్రధాన మొత్తం చెల్లింపుల నుంచి ఏడాది మినహాయింపు
పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం ఎం.ఎస్.ఎం.ఈ.ల నిర్వచనం మరింత మార్చడం జరిగింది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను ప్రోత్సహించటం కోసం
- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఎదగడం కోసం అవకాశాలు
ప్రభుత్వ సేకరణపై 200 కోట్ల రూపాయల వరకూ గ్లోబల్ టెండర్ ప్రక్రియ లేదు
- ఇది ప్రధానంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు లబ్ధి చేకూరుస్తుంది.
ఎం.ఎస్.ఎం.ఈ. ల కోసం డిస్ట్రెస్డ్ అసెట్ ఫండ్ / సబార్డినేట్ డెట్ స్కీమ్ ఆమోదించడం జరిగింది
- రూ.20 వేల కోట్ల పథకం ఆమోదించడం జరిగింది.
- ఈ పథకం ద్వారా 2 లక్షల ఎం.ఎస్.ఎం.ఈ.లకు లబ్ధి చేకూరనుంది.
ఎం.ఎస్.ఎం.ఈ.ల్లో ఈక్విటీ కోసం రూ.50 వేల కోట్ల ఫండ్ ఆఫ్ ఫండ్స్ కి ఆమోదం ఇవ్వడం జరిగింది
- ఎం.ఎస్.ఎం.ఈ లు వారి అభివృద్ధి కోసం ఎందుర్కొంటున్న సవాళ్ళను అధిగమించే దిశగా ఈక్విటీ ఆమోదం
- ఇది ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల జాయింట్ ఫండ్ అవుతుంది
www.champions.gov.in పేరిట ప్రధానమంత్రి ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రిత్వ శాఖ పోర్టల్ ను ప్రారభించారు. ఇది ఒక వన్ - స్టాప్ షాప్
- ఎం.ఎస్.ఎం.ఈ.లు తమ ఫిర్యాదులను ఇక్కడ నమోదు చేయవచ్చు.
కరోనా పై పోరులో - మీరు గెలిస్తే దేశం కూడా గెలుస్తుంది

"మన ఎం.ఎస్.ఎం.ఈ. లు లక్షలాది మంది జీవనోపాధికి మూలం, ఇది స్వావలంబన భారతదేశం దిశగా మన సంకల్పానికి బలమైన పునాది."
- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి


మరింత సమాచారం కోసం , దయచేసి సందర్శించండి : transformingindia.mygov.in/aatmanirbharbharat
davp 22112/13/0013/2021

## ఈ నెల 11న ఏపీ కేబినెట్ సమావేశం

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కేబినేట్ సమావేశంలో చర్చించే అంశాలపై నివేదికలు పంపాలని అన్ని శాఖల అధికారులను సీఎస్ ఆదేశించారు.


## సీఎస్ నీలం సాహ్ని పదవీ కాలం పొడిగింపు

సెప్టెంబర్ 30 వరకు
పదవి కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీలం సాహ్ని మరో మూడు నెలలు కొనసాగనున్నారు. సీఎస్ పదవీకాలం పొడిగించాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్రం ఆమోదించింది. కరోనా నేపథ్యంలో సీఎస్ విధులు కీలకమైనందున పదవీ కాలం పొడిగించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకూ నీలం సాహ్ని పదవీ కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటివరకూ సీఎస్ సర్వీస్‌లో కొనసాగనున్నారు.

## తీవ్ర తుఫానుగా నిసర్గ



విశాఖపట్నం : నిసర్గ తుఫాను బుధ వారం ఉదయం తీవ్ర తుఫానుగా మారింది. తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా తుఫాను కొనసాగుతోంది. ఉత్తర మహారాష్ట్ర వైపు గంటకు 12కి.మీ వేగంతో ప్రయాణిస్తోంది. అలీబాగ్‌కు దక్షిణ నైరుతి దిశగా 140 కి.మీ, ముంబైకి 190 కి.మీ, సూరత్‌కు 415 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ రోజు ఉత్తర మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్‌కు ఆనుకుని హరిహరేశ్వర్-దామన్ మధ్య అలీబాగ్‌కు సమీపంలో నిసర్గ తుఫాను తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుండి 120 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం ఉంది. నిసర్గ తుఫాను ప్రభావం కారణంగా కొంకణ తీరం మొత్తం దట్టమైన మేఘాలు అలుముకున్నాయి. ఇందుకు సంబంధించిన ఇన్‌శాట్ త్రీడీ చిత్రాన్ని

తరువాయి 2లో..

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



అమరావతి : పోలీస్‌శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకెళ్తున్నామని, పోలీస్ శాఖలో తొలిసారిగా వీక్లీఆఫ్ కల్పించామని తెలిపారు. స్పందన కార్యక్రమంలో వినతులను గడువులోగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. 95శాతం సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించామన్నారు. స్పందన పోర్టల్ ద్వారా ప్రజలకు, పోలీసులకు మధ్య దూరం తగ్గిందని,

తరువాయి 2లో..

# పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు

## - నగరపాలక సంస్థ కమిషనరు నల్లనయ్య



శ్రీకాకుళం : పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. కరోనా నేపథ్యంలో బుధవారం పట్టణంలోని పలు వార్డులలో పర్యటించారు. కాలువ పూడికతీత పనులు చేపట్టాలని, బ్లీచింగ్ ప్రతీ రోజూ చేయాలని సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు.

ప్రజలు మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని, శానిటైజర్లు ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వం అవగాహన లేమితో అత్యుత్సాహం చూపెడుతోంది

## కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తెడ్డు రాందాసు



భీమునిపట్నం : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ నాయకత్వంలో రాహుల్ గాంధీ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్.సాకే శైలజానాథ్ పిలుపు మేరకు కాంగ్రెస్ భీమిలి ఇంచార్జ్ తెడ్డురాందాసు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న టువంటి ఏడాది పాలన లో మీ పాలన మా సూచన కార్యక్రమంలో వైకాపా ప్రభుత్వం అవగాహన లేమితో అత్యుత్సాహం చూపెడుతుందనీ, కక్ష సాధింపుతో ప్రజలపై పాలకుల నిర్లక్ష్యంతో ఇసుక నిలుపుదల చేసి భవన కార్మికుల ను సైతం రోడ్డుకు నెట్టి ప్రాజెక్టుల పని ప్రారంభం ప్రస్తావనే లేదనీ చెప్పారు. కరోనా లాక్డౌన్ వల్ల వలస కార్మికులు పేద వర్గాలకు ఆర్థిక సహాయం లేక, మద్యం విషయంలో నియంత్రణ లేదు ఈ ప్రభుత్వం పూర్తిగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను ఉన్నత న్యాయస్థానాలను అమలు తీరును పెడచెవిన పెట్టిందనీ, ఇటువంటి పాలన ప్రజలను భయాందోళనకు గురి చేస్తోందనీ చెప్పారు.

ప్రధాన న్యాయస్థానం అధికారాలు ప్రభుత్వాలు అమలు పరచకపోతే ప్రజలు సైతం న్యాయస్థానాలు పై ప్రజలు అవగాహన కోల్పోయే అవకాశం ఉండొచ్చనీ అన్నారు. కేంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మోడీ ప్రభుత్వానికి దేశ ప్రజల గూర్చి పలు సూచనలు చేసిందనీ, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ప్రజల పట్ల సంక్షేమం పట్ల సూచనలు సలహాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మకాయల.పైడ్రాజు, చొక్కా. నరసింగరావు, రంభోక్త.సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్లు లేక అపార్టుమెంట్‌వాసుల ఇబ్బందులు

భీమునిపట్నం : తగరపువలస దగ్గర లోని సంగివలస సత్య కళ్యాణ్ లేఅవుట్ లో ఉన్న అపార్ట్మెంట్ వాసులు వీధిలైట్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 8 ఏళ్ల నుండి ఇక్కడ చాలామంది నివాసం వుంటున్నారు. గృహ పన్నులు ఎప్పటికీ అప్పుడు కట్టేస్తున్నా ఇక్కడ సమస్యలు మాత్రం వెంటాడుతున్నాయి. వీదుల్లో రోడ్లు సరిగ్గా లేవు వీధి లైట్ లు అక్కడక్కడ వున్నాయి దీంతో చీకటి పడితే పాములు, తేల్లు, కుక్కలకు స్థానికులు భయబ్రాంతులను చేస్తున్నాయి.

అలాగే ఇటీవల వాడుక నీరు కాల్వల గుండా చెరువు లోకి వెళ్ళేది ఆ చెరువును పార్క్ గా తీర్చి దిద్దడం తో ఆ నీరు బయట పొలాల లోకి విడచి పెట్టారు .దీంతో ఆయా ప్రాంతం దుర్గంధ మేర్పడుతోందని వెంటనే డ్రైన్ బాగు చేయించి, వీది లైట్ లు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# దివీస్ ఆర్థిక సహాయంతో చిప్పాడలో ఆర్‌ఓ ప్లాంట్




భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ గ్రామం సుత్తమ్మ తల్లి అమ్మవారి గుడికి సమీపంలో లో 1, 25,000లతో ఆర్ ఓ ప్లాంట్ ను దివీస్ కర్మాగారం ఆసీటెంట్ మేనే జర్ పి. శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివీస్ సామాజిక బాధ్యత అధికారి ఈ ఎస్ నాగరాజు, సి ఎస్ ఆర్ డిపార్టుమెంట్ నరసింహ వెంకట్, గ్రామ పెద్దలు సరగడ ఈశ్వరరావు, కొసన వెంకట రమణ, జీరు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గోవా నుండి వలస కార్మికుల రాకకు ఆర్ట్స్ సంస్థ చేయూత

శ్రీకాకుళం : కరోనా లాక్ డౌన్ కారణంగా గోవా రాష్ట్రంలో చిక్కుకున్న వలస కార్మికలను సొంత జిల్లాకు తీసుకువచ్చుటకు ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ చేయూతను అందించింది. గోవాలో వలస పనులకు వెళ్ళిన 17 మంది కార్మికులు లాక్ డౌన్ కారణంగా చిక్కుకుని అచ్చటనే ఉండిపోవలసి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం కొంత మేర నిబంధనలు సడలించడంతో వలస కార్మికులు ఆర్ట్స్ సంస్థను సంప్రదించగా వారి రాక కోసం అవసరమగు అనుమతి పత్రాలను జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్ర కమాండ్ కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి నుండి పొందారు. వలస కార్మికులు 3వ తేదీన గోవా నుండి హైదరాబాదులోని శంషాబాదు ఎయిర్ పోర్టుకు చేరుకుని అచ్చట నుండి బస్సులో శ్రీకాకుళం చేరుకుంటరని ఆర్ట్స్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.సన్యాసి రావు బుధ వారం తెలిపారు. కార్మికులు సొంత జిల్లాకు వచ్చుటకు అనుమతించిన జిల్లా కలెక్టర్ జె నివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# నాడు-నేడు దేశ చరిత్రలోనే నిలిచిపోతుంది..




గ్రీన్ చాక్ బోర్డు, వాటర్ ప్యూరిఫైర్, ఫిల్టర్, అల్మరాలు, సీలింగ్ ఫ్యాన్లను సీఎం స్వయంగా చూశారు. పిల్లలు కూర్చునే బల్లల నమూనాలను సీఎం పరిశీలించారు. అనంతరం విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే నాడు-నేడు కార్యక్రమం నిలిచిపోతుందని అన్నారు. జులై చివరికి అన్ని పాఠశాల్లో నాడు-నేడు పూర్తి చేస్తామని, ఇప్పటికే చాలాచోట్ల పనులు ఊపందుకున్నాయని వివరించారు. మొదటి దశలో నాడు-నేడు కింద 15,700 మౌలిక సదుపాయాల కల్పిస్తున్నామని వివరించారు. నాడు-నేడు మీద సీఎం వైఎస్ జగన్ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నాడు-నేడు కార్యక్రమానికి సంబంధించిర టెండర్లు ఇప్పటికే పూర్తి చేశామని మంత్రి తెలిపారు.

**టీచర్ల బదిలీలకు సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్:**

నాడు-నేడు కార్యక్రమం దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని, అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటుందని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మొదట దశలో 500 కొత్తగా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జగన్న గోరు ముద్ద కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. టీచర్ల బదిలీలకు సీఎం వైఎస్ జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని మంత్రి తెలిపారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు బదిలీలు చేపడతామని వివరించారు.

**వెబ్ బేస్ కౌన్సిల్ ద్వారా టీచర్ల బదిలీలు**

దిలీలు కోసం టీచర్లు ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. వెబ్ బేస్ కౌన్సిల్ ద్వారా టీచర్ల బదిలీలు ఉంటాయని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యాక స్కూల్స్ ప్రారంభం అయ్యే లోపు టీచర్ల బదిలీలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు లేరన్న సాకుతో స్కూళ్లు మూసివేయడం లేదని చెప్పారు.

గతం ప్రభుత్వం హయాంలో 7 వేలకు పైగా స్కూళ్లు మూసేశారని తెలిపారు. ఒక్క స్కూల్ కూడా మూయడానికి వీల్లేదని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.



# వలసకూలీలకు ఆసరాగా కెథరిన్ అధినేత అలీవర్ రాయ్



భీమునిపట్నం : వలస కూలీల పట్ల అలీవర్ రాయ్ ఆసరాగా నిలిచారు. లాక్ డౌన్ నే పద్యం లో వివిధ ప్రాంతాల నుంచి చత్తీస్ ఘడ్, ఒరిస్సా వెళ్ళే వలస కూలీలను ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అయితే వారి పరిస్థితులను గమనించిన కేథరిన్ స్కూల్ అధినేత అలీవర్ రాయ్ వెంటనే వారికి భోజనం ప్యాకెట్లు అందించారు. అంతేకాకుండా వారి ఊరు వెళ్ళడానికి కొంత ఖర్చులు ఇచ్చి వారిని ఆదుకున్నారు. అలీవర్ రాయ్ చేస్తున్న సేవలకు వలస కూలీలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి సహాయం వలన వారు సంతోషం పడడం చూసి చాలా ఆనందంగా ఉందని చెప్పారు.

# లాక్‌డౌన్ నేపథ్యంలో రెడ్ క్రాస్ సేవలు



శ్రీకాకుళం : లాక్ డౌన్ సమయంలో నితరంతరం రెడ్ క్రాస్ సొసైటీ అనేక సేవలను అందిస్తున్నదని. ఆపన్నులను ఆదుకుంటుంన్నది. ఈ క్రమంలోనే బుధవారం లాక్ డౌన్ కారణంగా ఇబ్బందికి గురి అవుతున్న యాచకులకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం 70వ రోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీకాకుళం జిల్లా శాఖ వారు సి. వి. నాగ జ్యోతి చారిటబుల్ ట్రస్టు వారి సౌజన్యంతో శ్రీకాకుళం పట్టణం నందు యాచకులకు, పేదలకు 150 భోజన పాకెట్స్ అందచేసి తమ ఉదారతను చాటుకున్నారు. తమ సేవా గుణంతో యాచకుల కడుపు నింపి వారికి ఆకలి బాధ లేకుండా చేస్తున్నారు. ఈ కార్యకమం రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ పి. జగన్మోహన రావు ఆధ్వర్యంలో పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు ప్రతిష్టాత్మక యాక్షన్ ఫర్ ఏనిమల్స్ అవార్డు



శ్రీకాకుళం : మూగజీవాలను దయార్ద్ర హృదయంతో ఆదుకొనేందుకు అంకిత భావం తో పనిచేసే వ్యక్తులకు గ్రీన్ మెర్సీ సంస్థ అరుదుగా ప్రధానం చేసే ప్రతిష్టాత్మక, యాక్షన్ ఫర్ ఏనిమల్స్ అవార్డుకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఎంపికయ్యారు. కరోనా కష్ట కాలంలో ఆకలితో అలమటిస్తూ రోడ్లపై తిరుగాడే మూగజీవాల ఆకలి, కన్నీరు తుడిచేందుకు గ్రీన్ మెర్సీ సంస్థ ద్వారా ఆపన్నహస్తం అందించి నందుకు గుర్తింపుగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ జనార్ధన్ నివాస్ కి ప్రతిష్టాత్మక యాక్షన్ ఫర్ ఏనిమల్స్ అవార్డు లభించింది. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిరాడంబరంగా జరిగిన ఒక కార్యక్రమంలో గ్రీన్ మెర్సీ ముఖ్య కార్యనిర్వహ ణాధికారి రమణమూర్తి ఈ ప్రతిష్టాత్మక అవార్డుని కలెక్టర్కు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రీన్ మెర్సీ ముఖ్యకార్య నిర్వహణాధికారి రమణమూర్తి మాట్లాడుతూ కరోనా లాక్ డౌన్ సమయంలో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా మూగజీవాలను ఆదుకొనేందుకు జిల్లా కలెక్టర్ కారుణ్య హృదయంతో అనితర సాధ్యమైనరీతిలో స్పందించారని ప్రశంసించారు.

మూగజీవాల ఆకలి దప్పులు తీర్చేందుకు గ్రీన్ మెర్సీ సంస్థ ప్రారంభించిన కారుణ్య యజ్ఞం కార్యక్రమానికి అన్నిరకాలుగ ప్రోత్సాహం, అండదండలను అందించి తనలో నిక్షిప్తంగా వున్న జంతుప్రేమని కలెక్టర్ ఆవిష్కరించి ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తొలుత రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు శాలువాతో కలెక్టర్ని సత్కరించిన అనంతరం యాక్షన్ ఫర్ ఏనిమల్స్ అవార్డుని కలెక్టర్కు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా పౌర సంబంధాల అధికారి యల్. రమేష్,, వివిధ శాఖలకు చెందిన అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, పత్రికా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వాలంటీరు

## చోద్యం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కొల్లాన కొండలరావు

గొలుగొండ : మండలంలో కొన్ని గ్రామాల్లోని వాలంటీర్లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చోద్యం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కొల్లాన కొండలరావు ఆరోపించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

గ్రామాల్లో ప్రభుత్వం పెట్టిన పథకాలు ప్రజలకు అందించడంలో వాలంటీర్లు ఇబ్బంది పెడుతున్నారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజలందరికీ పథకాలు చేరవేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతుంటే గ్రామాల్లోని కొందరు వాలంటీర్లు తమ ఇష్టాను సారంగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఇలాగైతే గ్రామాల్లో ప్రజలు తిరుగుబాటు చేయడం తప్పదని ఆయన ఆరోపించారు.

# తీవ్ర తుఫానుగా నిసర్గ

భారత వాతావరణ శాఖ తమ ట్విటర్ ఖాతాలో విడుదల చేసింది

**భారత వాతావరణ శాఖ విడుదల చేసిన ఇన్‌శాట్ త్రీడీ చిత్రం**

కాగా, గుజరాత్, మహారాష్ట్రలపై నిసర్గ తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ముందస్తు సహాయక చర్యలు చేపడుతున్నారు.

గుజరాత్‌లోని వల్సాద్, సూరత్, నవ్‌సారీ, భరూచి జిల్లాల్లోని తీరప్రాంతాల్లో నివసించే 78,971 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు అధికారులు. నిసర్గ తుపాను తాకిడిని తట్టుకునేందుకు రాష్ట్రంలో అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించారు.

తుపాను 16 ఎన్‌డీఆర్ఎఫ్ యూనిట్లలో 10 బృందాలు తుఫాను సహాయక చర్యల్లో ఉన్నాయని ఇంకా 6 బృందాలు సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి కార్యాల యం ట్విట్టర్ ద్వారా ప్రకటించింది.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

4లక్షల మంది దిశ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్నారని సవాంగ్ అన్నారు. కరోనా సమయంలో డయల్ 100, 112 ఎంతో ఉపయోగపడ్డాయని, టెక్నాలజీ వాడకంలో ముందంజలో ఉన్నామన్నారు. విజయవాడ పటమట గ్యాంగ్ వార్ ఘటన దురదృష్టకరమని, వీటికి కారణమైన వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

## సోషల్ మీడియాలో మెసేజ్ లు తొలిగించినా చర్యలు తప్పవు-డీజీపీ హెచ్చరిక

**-వ్యక్తి గత దూషణ చేసినా క్రిమినల్ పేర్లు పెట్టి సంబోదించినా శిక్షార్హులే**

**-వార్తలు నిజమో కాదో 9071666667 ఈ నెంబర్ కు సంప్రదించవచ్చు**

**- వాట్సాప్ లో దుర్భషలాడినా...దూషించినా అడ్మిన్ తో పాటు గ్రూప్ సభ్యుల మీద చర్యలు తప్పవు**

సోషల్ మీడియా మీద గట్టి నిఘా ఏర్పర్చామని డీజీపీ గౌతం సవాంగ్ అన్నారు.బుధవారం మంగళగిరి డీజీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీజీపీ గౌతం సవాంగ్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే వార్తలు అవాస్తవాలు అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం మీద గాని ప్రభుత్వ అధికారుల మీద కించపర్చుతూ పలు వ్యాఖ్యలు చేస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. అంతేకాక సోషల్ మీడియాలో మహిళల చిత్రాలను పంపించినా అసభ్య వ్యాఖ్యలు మాట్లాడినా శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా దూషించినా ,క్రిమినల్ పేర్లను సంబోదిస్తూ వ్రాసినా కూడా కేసులు నమోదుచేస్తామని స్పష్టం చేశారు.అంతేకాకుండా ఒక వ్యక్తి గురించి కించపర్చుతూ వ్యాఖ్యలు చేసి తొలిగించినా కేసులు నమోదు చేస్తామని, తమ దగ్గర ఐటీ టెక్నాలజీ ఉందని దీనివలన తొలిగించిన మెసేజ్ లను కూడా పరిగణంలోనికి తీసుకుని కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు.

**వాట్సప్ గ్రూపుల గురించి డీజీపీ ప్రస్తావిస్తూ...**

వాట్సప్ గ్రూపులలో కూడా నిరాధారమైన వార్తలు వ్రాస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని డిజీపీ గౌతం సవాంగ్ అన్నారు.వాట్సప్ గ్రూపులలో వ్యక్తి గత దూషణలు చేస్తూ సంభాషించినా, దుర్భషలాడినా గ్రూప్ అడ్మిన్ తో పాటు గ్రూప్ సభ్యుల మీద చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిరాధారమైన వార్తలు వ్రాస్తే 9071666667 ఈ నెంబర్ కు సంప్రదించి ఆ వార్త నిజమో కాదో పరిశీలించుకోవచ్చని సూచించారు.లాక్ డౌన్ వలన సోషల్ మీడియా హవా కొనసాగిందని దీని కట్టడికి అన్ని కసరత్తులు చేస్తున్నామని వెల్లడించారు.

# ఈ నెల 8వ తేది నుండి అమ్మవారి ఆలయములు తెరుచుటకు అనుమతి



విశాఖపట్నం: కోవిడ్-19 లాక్ డౌన్ కారణంగా ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం తేది: మార్చి 21 నుండి భక్తులను శ్రీ అమ్మవారి దర్శనమునకు నిలుపుదల చేయుట జరిగినది. తదుపరి ఆన్ లైన్ ద్వారా భక్తుల కోరిక మేరకు వారి పేరున కొన్ని అర్జిత సేవలు నిర్వహించుట జరుగుచున్నది.

కేంద్ర ప్రభుత్వం ఈ నెల 8వ తేది నుండి ఆలయములు తెరుచుటకు అనుమతిని జారి చెసిన్నది చేస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వములు కోవిడ్-19 లాక్ డౌన్ పరిస్థితులకు అనుగుణంగా జారీ చేయు ఉత్తర్వులను అనుసరించి ఆలయంలోనికి భక్తులను అనుమతించ వలసినదిగా ఆదేశించినది.

కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశముల మేరకు దేవాదాయ ధర్మదాయ శాఖ వారి ఉత్తర్వులు ద్వారా తేదిని నిర్ణయించిన తదుపరి ఆలయంలోనికి భక్తులను అనుమతించుటకు తీసుకొనవలసిన అన్ని చర్యలు ఈ క్రింది విధంగా తీసుకొనుట జరిగినది. 1. సామాజిక దూరం పాటించుటకు శ్రీఅమ్మవారి దర్శనము నకు క్యూలైన్స్ నందు పచి

ఉండు భక్తులకు 6 అడుగుల దూరంలో సర్కిల్స్ గీసి సామాజిక దూరం పాటించుటకు

సిద్ధం చేయుట జరిగినది 2. శానిటైజర్స్, సోడియం హైడ్రోఫ్లోరైడ్, గౌసులు, థర్మల్ గన్స్ సిద్ధంచేయుట జరిగినది. 3. ఆలయ సిబ్బందికి మాస్కులు, గౌసులు మరియు భక్తులను పరీక్షించుటకు తగు శిక్షణ

సిబ్బందికి ఇచ్చుట జరిగినది. 4. భక్తులు గమనించ మనవి శ్రీ అమ్మవారి భక్తులను కేవలం ఆ అమ్మవారి లఘు

దర్శనములకు మాత్రమే అనుమతించ బడును. 5. దర్శనమునకు వచ్చు భక్తులు తప్పని సరిగా ఆదార్ లేక ఏదైనా గుర్తింపు కార్డు

తీసుకొని రావలెను. గుర్తింపు కార్డు ఉన్న వారిని మరియు ప్రతి భక్తులు మాస్కును ధరించిన వార్ని మాత్రమె అనుమతించబడును.

## గోడి నరసింహచారి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న స్వర్ణకారులు, బంగారు వర్తకులు



విశాఖపట్నం : స్వర్ణకారుల సమస్యలు, బంగారం వ్యాపారుల సమస్యలు పై అహర్నిశలు కృషి చేస్తూ ,వారి అభ్యున్నతికి శ్రమించే రాష్ట్ర విశ్వబ్రహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అయిన గోడి నరసింహచారి, కు 56వ జన్మదిన సందర్భంగా బుధవారం స్వర్ణకారులు, బంగారు వర్తకులు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టౌన్ హాల్ రోడ్డు లో ఉన్న ఆయన కార్యాలయంలో తిరుపతి లడ్డు లను ,మజ్జిగ లను పేద స్వర్ణకారులుకు, స్థానిక నివాసులు కు పంపిణీ చేయడం జరిగింది. ఈ జన్మదిన వేడుకలులో రాష్ట్ర స్వర్ణ కార సంఘం అధ్యక్షుడు కర్రి వేణమాధవ్ ,విశాఖ నగర స్వర్ణకార సంఘం, స్థానిక విశ్వబ్రహ్మణ సంఘం, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి పూజ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులుగా నేమాల హేమసుందరరావు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు నేమాల హేమసుందరరావు నియమితులయ్యారు.ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరపు సాంబశివనాయుడు, ప్రధాన కార్యదర్శి కాకుమాను వెంకట వేణులు నియామక ఉత్తర్వులను జారీ చేశారు.జర్నలిస్టుల సమస్యలపై హేమసుందర్ కు ఉన్న అవగాహన, వృత్తి పట్ల అంకితభావం, అనుభవం దృష్ట్యా ఆయనకు ఈ బాధ్యతలను అప్పగిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విడుదల చేసిన నియామకపు ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నేమాల హేమ సుందరరావు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఈ బాధ్యతలు అప్పగించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటుగా మిగతా కార్యవర్గ ప్రతినిధులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపి ఇ ఆర్ యు జిల్లా అధ్యక్షుడుగా తనను నియమించడంతో బాధ్యతాయుతంగా పనిచే స్తానని పేర్కొన్నారు. యూనియన్ నిబం ధనల మేరకు తన విధులను నిర్వహిస్తానని చెప్పారు.

## కంటైన్మెంట్ ఏరియాలో 5 వ విడత రేషన్ పంపిణి



మధురవాడ(విజయభాను), కరోనా విపత్తులో రాష్ట్ర ప్రభుత్వం చవుక దుకాణాల ద్వారా 5 వ విడత రేషన్ సరుకులు అందిస్తుంది. ఈ క్రమంలో బుధవారం జోన్ 1 పరిధి 6 వ వార్డులో మంత్రి అవంతి ఆదేశాల మేరకు వార్డ్ నాయకులూ పోతిన ఎల్లాజీ ఆధ్వర్యంలో స్థానిక నేతలతో కలిసి పీఎంపాలెం కంటైన్మెంట్ ఏరియాలో ఉన్నటువంటి గాయత్రీ నగర్, ఎఫ్.సి.ఐ.లే అవుట్ తదితర కాలినిలలో రేషన్ కార్డు కలిగి నివసిస్తున్న కుటుంబాలకు జాగ్రత్తలు పాటిస్తూ 5 వ విడత రేషన్ పంపిణి చేసారు రానున్న రోజుల్లో మరిన్ని అవసరాలు తీర్చినున్నామని తెలిపారు, అనంతరం ఎల్లాజీ మాట్లాడుతూ ఇటివంటి విపత్తు సమయంలో 5 సార్లు ప్రజలకు రేషన్ అందించిన ఘనత ఒక్క జగన్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా విరామం లేకుండా ప్రభుత్వ పథకాలను అందరకి చేరాలా అంకితభావంతో విధులు నిర్వహిస్తూన్న వార్డ్ వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జామి శివకుమార్ గ్రామా సచివాలయం సిబ్బంది, వార్డ్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను కలిసిన

# పీసీసీ మరియు ఎన్ఎస్‌యుఐ నాయకులు

విశాఖసిటీ : పీసీసీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ సూచనమేరకు ..లాక్ డౌన్ తర్వాత ..పున ప్రారంభం అవుతున్న దశలో..గతంలో విద్యార్థులు చెల్లించవలసినటువంటి హాస్టల్ మరియు మెస్ బిల్లులు ఇంజనీరింగ్ కాలేజీలో ఇతర ఫీజులు రద్దు చేయాలని ...ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి స్కాలర్షిప్పులు ఫెలోషిప్ల త్వరగా వచ్చే టట్టు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి.ఎ నారాయణ రావు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కన్వీనర్ అబ్రహం సుమంత్.. ఏయూ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు తేజ మరియు కోవిడ్ - 19 విశాఖ పార్ల మెంట్ ఇన్చార్జ్ గుత్తుల శ్రీనివాసరావుతో కలిపి ఆంధ్ర యూని వర్సిటీ వైస్ ఛాన్సర్ గౌరవనీయులు జి.ప్రసాదరెడ్డిని రిజిస్టర్ ఆఫీస్ ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎం.లేపాక్షి కూడా పాల్గొన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో జరుగుతున్న వివాదంపై ఆరా తీయడం జరిగింది. యూనివర్సిటీలో ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.





## ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించవద్దు

కంచరపాలెం : కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో ఆటో లలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించవద్దని కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ .ఐ శ్రీనువాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బిర్లా కూడలి నుండి ఊర్వశి కూడలి జాతీయ రహదారి సేవ మార్గం పై రాకపోకలు సాగిస్తున్న ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు బుదవారం ఉదయం అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రభుత్వాలు కల్పించిన సడలింపులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తప్ప దుర్వినియాగం చేయరాదని సూచించారు. ముఖ్యంగా ప్రయాణికులను చేరవేసే వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించరాదని తమ తనిఖీలలో అధిక ప్రయాణికులు వున్న వాహనాలను గుర్తిస్తే కేసు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు బౌతిక దూరం పాటిస్తూ కరోనా వైరస్ పై అప్రమత్తంగా వుండాలన్నారు.

# రూరల్ ఓఎస్టీ పదవీ బాధ్యతలు స్వీకరించిన సతీష్ కుమార్





విశాఖపట్నం: ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఓఎస్టీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బాబూజీ అట్టాడ ఐపీఎస్ ఎస్పీ విశాఖపట్నం జిల్లా వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. 2016 సంవత్సరం ఐపిఎస్ బ్యాచ్ కి ఎంపిక అయ్యారు. తమిళనాడు రాష్ట్రానికి చెందినవారు, చింతపల్లి ఏఎస్పీ గా 17 నెలలు కాలం పనిచేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా వివిధ కార్యక్రమాల ద్వారా గిరిజనులకు దగ్గరయ్యారు. ఇందుకు గాను జాతీయ స్థాయి స్కోచ్ అవార్డును, రాష్ట్ర స్థాయి డిజీ కమాండేషన్ డిస్క్ ను సొంతంచేసుకున్నారు.

## కర్రీ అప్పలస్వామి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా పారిశుద్ధ్య కార్మకులకు మాస్కులు పంపిణీ



సింహాచలం : శ్రీ కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జీవీఎంసీ 98 వార్డులో ఉన్న 40 మంది పారిశుద్ధ్య కార్మికులకు శ్రీ కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ముద్రించిన మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. గతంలో రెండు దఫాల వారికి శానిటైజర్ గ్లౌస్ లు భోజనాలు పంపిణీ చేయడం జరిగింది అని ఆయన అన్నారు.

ఈ కరోనా వైరస్ మహమ్మారిని అంత మొందించేందుకు పారిశుద్ధ్య కార్మికులు సేవలను కొనియాడారు. ప్రజలంతా పరిశు భ్రంగా ఉంటూ ఇంటికే పరిమితమై ఈ కరోనా వైరస్ నశించే వరకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడవివరం సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యులు కొలుసు గుర్నాథరావు లోగిశా గణేష్, మరియు ఎన్ని భాస్కర్ రావు, కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


రక్షణ మంత్రిత్వశాఖ

**నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం**

(టెలిఫోన్: 0891 2816350, 6366, ఫ్యాక్స్: 0891 2816688)

**ఇ-టెండరు ప్రకటన**

QUOTING No: **RPYP/SER/18-19/323(A)**

**1.** మూడు సంవత్సరాల కాలానికి నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం వద్ద MYU డిపార్ట్‌మెంట్‌లోని 6 KL కెపాసిటీన్ లిక్విడ్ నైట్రోజన్ స్టోరేజ్ ట్యాంక్ 01 నంబరు హైరింగ్ కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్లీ సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.


**2.** ఇ-టెండరు డాక్యుమెంట్లను **"WWW.DEFPROC.GOV.IN"** వెబ్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. బయానా చెల్లింపు నిమిత్తం ఆఫ్‌లైన్ టెండరు డాక్యుమెంట్‌తో పాటు ఏదేని జాతీయ బ్యాంక్ నుండి తీసిన **రూ.49,300/-** ల డిమాండ్ డ్రాఫ్ట్‌ను కూడా జతచేయాలి.

**3. ప్రి-బిడ్ సమావేశం: 08 జూన్ 20 / 1030 గం.కు YU డిపార్ట్‌మెంట్ వద్ద.** నిర్ణీత తేది మరియు సమయంలో ప్రి-బిడ్ సమావేశానికి హాజరగుటకు బిడ్డర్లు తగినవిధంగా వ్రాతపూర్వకముగా అధికారము ఇవ్వబడిన తమ ప్రతినిధులను నియమించవలసి ఉంటుంది.

**4.** ఆఫ్‌లైన్ సీల్డ్ టెండర్లను నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నంలోని విజయనగర్ గేటు వద్ద ఉంచిన **"MYP"**గా మార్క్‌చేసిన టెండరు బాక్స్‌లో వేయవలెను లేదా **20 జూన్ 2020 (1830 గం.)** లోగా ఈ కార్యాలయానికి చేరేవిధంగా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపవలెను.

davp 10702/11/0006/2021 **DGM (RP)**


## గెడ్డ పూడిక తీసివేత పనులు పర్యవేక్షించిన వావిళ్ళపల్లి



కంచరపాలెం : జీవీఎంసీ 50వ వార్డు పరిధి మాధవధార అబ్బాస్ అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న గెడ్డ పూడిక తీసివేత పనులు వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి వావిళ్ళపల్లి ప్రసాద్ బుదవారం ఉదయం పర్యావేక్షించారు. గత వారం వార్డు లో పర్యటించిన వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కె.కె.రాజు దృష్టికి పూడిక తీత పనులు చేయించాలని వావిళ్ళపల్లి కోరారు. వచ్చే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని వార్డులోని అన్ని గెడ్డలు నందు పూడికతీత పనులు చేయించాలని కోరామన్నారు. అందులో భాగంగా అబ్బాస్ అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న గడ్డ నందు పూడిక తీసివేత పనులు ప్రారంభించారు.



అర్హులైన ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కొత్తగా రైస్ కార్డు రిలీజ్ చేసింది. ఇందులో భాగంగా బుధవారం 39వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురడ తాతారావు ఆధ్వరంలో రైస్ కార్డు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వార్డు వాలంటరీ పాల్గొనడం జరిగింది.

# విజయభాను

## సంపాదకీయం

### గగనంలోకి ప్రైవేటురథం

ప్రైవేటు సంస్థ సొంత వ్యోమనౌక ద్వారా మానవులను గగనతలంలోకి చేర్చడంతో అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)కు చెందిన ఇద్దరు వ్యోమగాములను స్పేస్ఎక్స్ సంస్థ విజయవంతంగా అంతరిక్షంలోకి పంపించగలిగింది. ఫాల్కన్ 9 అనే రాకెట్ ద్వారా క్రూ డ్రాగన్ అనే స్పేస్ క్యాప్సూల్‌ను భూమికి అతి దగ్గరి కక్ష్యలో ప్రవేశ పెట్టింది. ఈ క్రూ డ్రాగన్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అనుసంధానం కావడంతో వ్యోమగాములు అందులోకి ప్రవేశించారు. రాకెట్ ప్రయోగం మొదలుకొని అనుసంధానం వరకు మొత్తం కార్యక్రమం మానవ ప్రమేయం లేకుండా స్వయంచాలన యంత్రాలతోనే జరగడం మరో విశేషం. 2011 వరకు స్వయంగా వ్యోమనౌకలను ప్రయోగించిన నాసా ఆ తరువాత నిలిపివేసింది. ప్రైవేటు సంస్థలు ఎదిగే వరకు రష్యా అంతరిక్ష నౌకల ద్వారా తమ వ్యోమగాములను పంపించింది. క్రమంగా ప్రైవేటు సంస్థలు అంతరిక్ష కార్యక్రమాలు చేపట్టడానికి హంగులను సంతరించుకోవడం మొదలైంది.

అమెరికా ప్రభుత్వం ప్రైవేటు రంగానికి ఊతమివ్వాలని నిర్ణయించుకోవడంతో ఆకాశం నీ హద్దురా అవకాశం వదలొద్దురా అన్నట్టు విమానయానంలో చేయితిరిగిన బోయింగ్ సంస్థతో పాటు పలు కంపెనీలు అంతరిక్ష వ్యాపారంలోకి దూకాయి. భవిష్యత్తులో స్పేస్ఎక్స్‌కు అనేక కంపెనీల నుంచి పోటీ ఎదురయ్యే పరిస్థితి ఉన్నది. స్పేస్ఎక్స్ సాఫల్యం నేపథ్యంలో నాసాకు ఇస్రో అభినందనలు తెలుపడం గమనార్హం. కొంతకాలంగా తమ ప్రాజెక్టులలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఇస్రో పెంచుతూ ఉన్నది. ప్రైవేటు సంస్థలకు ప్రోత్సాహమివ్వాలనేదే కేంద్ర ప్రభుత్వ విధానమైనప్పటికీ, ఇంకా పలు నిబంధనలు అవరోధంగా ఉన్నాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రైవేటు సంస్థలు ఎదిగే కొద్దీ వాటి భాగస్వామ్యాన్ని పెంచుతూ పోవాలనే అభిప్రాయం కూడా ఉన్నది. ఇందుకోసం అంతరిక్ష కార్యకలాపాల ప్రోత్సాహక బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది.

భవిష్యత్తులో అంతరిక్ష ప్రయోగాలు కొత్తపుంతలు తొక్కే సూచనలు కనిపిస్తున్నాయి. వ్యాపారాత్మకంగా అంతరిక్ష యాత్రలను చేపట్టాలనేది స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ అభిలాష. మస్క్ పథకం ప్రకారం- ఒక అంతరిక్ష నౌకలో వంద మంది యాత్రికులు ప్రయాణించవచ్చు. చంద్రుడిపైకి ఆ తరువాత అంగారకుడిపైకి యాత్రలను నిర్వహించాలని స్పేస్ఎక్స్ ప్రయత్నిస్తున్నది. 2050 నాటికి అంగారకుడిపై పది లక్షల జనాభా గల నగరాన్ని నిర్మించాలనేది మస్క్ ఆలోచన! అక్కడ పిజ్జాలు మొదలుకొని అన్నీ లభిస్తాయట! మనదేశం మానవులను అంతరిక్షంలోకి పంపడానికి గగన్‌యాన్' పథకాన్ని చేపట్టింది. ఖగోళరంగంలో ప్రపంచానికే పాఠాలు చెప్పిన చరిత్ర భారతీయులది. మనం గగన్‌యాన్ దగ్గర ఆగిపోకూడదు. గ్రహరాశులనధిగమించి ఘన తారల పథమునుంచి, గగనాంతర రోదసిలో గంధర్వ గోళ గతుల దాటి, చంద్రలోకమైనా, దేవేంద్ర లోకమైనా బొందితో జయించి మరల భువికి తిరిగి రాగలిగే రోజు కోసం ఎదురు చూద్దాం!

### అనంతగిరి మండల అభివృద్ధిలో పాలు పంచు కున్న వారందరికీ కృతజ్ఞతలు

#### మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు.కూర్మారావు

అనంతగిరి : అనంతగిరి మండలంలో గల అందరు పంచాయతీ కార్యదర్శులకు మరియు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు కు తెలియజేయునది ఏమనగా, మీ అందరి సమిష్టి కృషి ఫలితం. ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లా స్థాయిలో మన మండలాన్ని గత నెలలో మరియు ఈ నెలలో కూడా ప్రథమ స్థానంలో నిలబెట్టిన అందరు వాలంటీర్లు, వెల్ఫేర్ / డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయితీ సెక్రటరీలు అందరికి పేరు, పేరునా అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు, కూర్మారావు, కృతజ్ఞతలు తెలిపారు,

### పిడుగుపాటుకు ముగ్గురి మృతి

శ్రీకాకుళం : వర్షానికి పొలంలోని పూరిపాకలో తలదాచుకున్న సమయంలో కాటేసిన మృత్యువుఎస్సీమరువాడ, చినతోలు మండగూడలో విషాదం పంట పొలంలో ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. కాసేపటికే...వారుండే పాకపై పెద్దశబ్దంతో కూడిన అగ్గిపిడుగు పడింది.

రెండు నెలల్లో 52.62 లక్షల మంది

# కేవైసీ అప్‌డేట్ చేసిన ఈపీఎఫ్‌వో

**- ఆన్‌లైన్ ద్వారా క్లెయిముల పరిష్కారం, అడ్వాన్సుల జారీ వేగవంతం**
**- లక్షలాది మంది ఖాతాదారుల వివరాల్లో తప్పులను సరిదిద్దిన ఈపీఎఫ్‌వో**
**- కేవైసీ అప్‌డేషన్లు, సిబ్బందికి ఆరోగ్య భద్రత విషయంలో ద్విముఖ వ్యూహం**

న్యూఢిల్లీ : కొవిడ్-19 కారణంగా ఆన్‌లైన్ సేవల ఆవశ్యకత పెరిగింది. ఖాతాదారులకు మరింతగా అందుబాటులో ఉండేలా, అందరికీ ఆన్‌లైన్ సేవలు అందించేలా, వారి కేవైసీ సమాచారాన్ని ఈపీఎఫ్‌వో అప్‌డేట్ చేసింది. 2020 ఏప్రిల్, మే నెలల్లో 52.62 లక్షల మంది ఖాతాదారుల కేవైసీ అప్‌డేట్ చేసింది. ఇందులో, 39.97 లక్షల మంది ఆధార్ అనుసంధానం, 9.87 లక్షల మంది ఫోన్ నంబర్ల (యూఏఎన్ యాక్టివేషన్) అనుసంధానం, 11.11 లక్షల మంది బ్యాంక్ అకౌంట్ల అనుసంధానం ఉన్నాయి. కేవైసీ అనేది ఒకేసారి జరిగే ప్రక్రియ. ఖాతాదారుల వివరాలను యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యూఏఎన్) తో అనుసంధానించే సమయంలో వారి గుర్తింపును కేవైసీ సులభతరం చేస్తుంది. లాక్‌డౌన్ సమయంలోనూ భారీ స్థాయిలో కేవైసీలు అప్‌డేట్ చేయడానికి, ఖాతాదారుల వివరాల్లో లోపాలను సరిదిద్దేందుకు ఈపీఎఫ్‌వో పెద్ద కసరత్తు చేసింది. 4.81 లక్షల మంది పేర్లను, 2.01 లక్షల మంది పుట్టిన తేదీలను, 3.7 లక్షల మంది ఆధార్ నంబర్ల అనుసంధానంలో లోపాలను ఈ రెండు నెలల్లో సరిదిద్దింది. ఒకవైపు కేవైసీ అప్‌డేషన్లు చేపట్టడానికి, మరొకవైపు సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పించడానికి ద్విముఖ వ్యూహాన్ని ఈపీఎఫ్‌వో అనుసరించింది. ఉద్యోగులు ఇంటి నుంచే పని చేసే అవకాశం కల్పించింది. కేవైసీ అప్‌డేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసింది. ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేస్తూ, ఖాతాదారుల వివరాల్లో లోపాలను సరిచేశారు. పెండింగ్ పనులను పూర్తి చేశారు. ఉద్యోగులు తమ ఆధార్ నంబర్ల అనుసంధానం కోసం సంస్థ యజమానిపై ఆధారపడకుండా చేయటంబీ పుట్టిన తేదీల్లో మూడేళ్ల వరకు ఉన్న తేడాలను సరిదిద్దేందుకు ఆధార్ కార్డును రుజువుగా అంగీకరించడం వంటి చర్యలు కేవైసీ ప్రక్రియను వేగవంతం చేశాయి. ఖాతాదారులు మెంబర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ సేవలను పొందేందుకు కేవైసీ అప్‌డేషన్ వీలుకల్పిస్తుంది. దీనిద్వారా, తను దాచుకున్న పూర్తి మొత్తాన్ని ఖాతాదారులు తీసుకోవచ్చు. లేదా, కొంతమొత్తాన్ని అడ్వాన్స్‌లుగా తీసుకోవచ్చు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద ఇటీవల ప్రవేశపెట్టిన కొవిడ్-19 అడ్వాన్స్‌ను కూడా ఖాతాదారులు పొందవచ్చు. ఉద్యోగులు సంస్థలు మారినప్పుడు వారి ఖాతాను ఆన్‌లైన్ ద్వారా కొత్త సంస్థ పరిధిలోకి బదిలీ చేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా కేవైసీ చేస్తుంది. కేవైసీ సభ్యులు కంప్యూటర్ల ద్వారా లేదా ఉమాంగ్ యాప్ ద్వారా ఆన్‌లైన్ సేవలను పొందవచ్చు.

ఆన్‌లైన్ పద్ధతిని స్వీకరించిన ఈపీఎఫ్‌వో, కొవిడ్-19 కారణంగా దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ ఆంక్షలు ఉన్నా ఖాతాదారుల ఇంటి వద్దకే సేవలను అందించి నిబద్ధత చాటుకుంది. క్లెయిముల పరిష్కారం, ఈపీఎఫ్ అడ్వాన్సులు, పీఎఫ్ బదిలీ, పింఛన్ల ప్రక్రియలో సమయం వృథాను అరికట్టి... పరిమాణపరంగా, నాణ్యతపరంగా సేవలను మెరుగుపరుచుకోవడానికి ఆన్‌లైన్ విధానం ఈపీఎఫ్‌వోకు సాయపడింది.

# కోడికి రెక్కలు..

- సామాన్యుడికి అందనంత ఎత్తులో కోడి ధరలు
- కొండెక్కి కూర్చున్న నాటు కోళ్ల ధరలు
- కేజీ 300కు చెరువులో స్కిన్ లెస్
- కరోనా లో 60కే కేజి అమ్మకాలు - మాఫియా గా మారిన దళారులు



మధురవాడ (విజయభాను), కరోనా మహమ్మారి ప్రజలనే కాక దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది ఇదే క్రమంలో కోళ్ల పరిశ్రమ కూడా సంక్షోభంలో పడింది, లాక్ డౌన్ పుణ్యమాని కోడి ధర కూడా కొండెక్కికూర్చుంది. లాక్ డౌన్ మొదట్లో చికెన్ ధరలు మాములుగా ఉన్న రోజు రోజుకు సామాన్యుడికి అందనంతగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం చికెన్ కేజీ 280 రూపాయలు అమ్ముతున్నారు. కొన్ని చోట్ల రూ. 300 కూడా ఉన్నట్టు తెలుస్తుంది. పెరుగుతున్న ధరలతో కిలో చికెన్ కొనాలంటే సామాన్యుడు కళ్లు తేలేసే పరిస్థితి నెలకొంది. రికార్డు స్థాయిలో ప్రస్తుతం చికెన్ ధరలు పెరుగుతుండటం నాన్‌వెజ్ ప్రియులను కలవరపాటుకు గురిచేస్తోంది.మటన్ ధర నిలకడగా ఉన్నా చికెన్ ధర మాత్రం రోజు రోజుకు పెరుగుతుంది.దీంతో ఈ ధరలకు సామాన్య వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ఏప్రిల్‌లో లాక్‌డౌన్ ప్రారంభంలో చికెన్ ధర బాగా దిగజారింది. బాయిలర్ ధర కేవలం కిలో రూ.60 ఉంది. కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా వినియోగదారులు చికెన్ వైపు మొగ్గు చూపకపోవడంతో ధరలు భారీగా పతనమయ్యాయి. లాక్‌డౌన్ ప్రారంభమైన రెండు వారాల వరకు చికెన్ ధర సాధారణ స్థాయిలోనే కొనసాగింది. రూ.60 నుంచి రూ.80, రూ.120 , రూ.160 గా ధరల్లో క్రమంగా పెరుగుదల చోటు చేసుకుంది. ఆ సమయంలో మటన్ ధర అమాంతం కిలో రూ.800కు పెరిగినా చికెన్ మాత్రం నిలకడగానే పెరుగుతూ వచ్చింది.ఈ నేపథ్యంలో పౌల్ట్రీలు సైతం ఉత్పత్తిని భారీగా తగ్గించాయి. దీంతో కిలో రూ.160, రూ.180 మధ్య కుదురుకుంటుందని వినియోగదారులు భావించారు. అయితే మే నెల 15 నుంచి పరిస్థితిలో భారీ మార్పులు వచ్చాయి. 15 తరువాత రోజుకో విధంగా ధరల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. అనూహ్యంగా చికెన్ ధర రూ.200 మార్కును దాటింది. రోజు రోజుకూ ధరలో పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం కిలో రూ.300 చేరుకొని ఆల్‌టైం రికార్డును సృష్టిస్తుంది, దీంతో ధరలపై సామాన్య వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కరోనా కారణంగా మాంసాహారంపై వినియోగదారులు దృష్టి సారించకపోవడంతో ఆ సమయంలో పౌల్ట్రీలు తీవ్రంగా నష్టపోయి, ఉత్పత్తిని పెద్ద ఎత్తున తగ్గించుకున్నాయి. అన్ని పౌల్ట్రీలు నష్టనివారణ చర్యలు చేపట్టాయి. వినియోగం తగ్గడం, ఎండలు ముదరడంతో కోళ్ల పెంపకాన్ని తగ్గిం చాయి. దీంతో ఉత్పత్తి భారీగా తగ్గి ధరలు రోజు రోజుకు పెరిగిపోయే పరిస్థితి వచ్చింది. ఇలాగే మరికొన్ని రోజులు కొనసాగే పరిస్థితి ఉంది. పౌల్ట్రీల్లో ఉత్పత్తి సాధారణ స్థాయికి చేరుకునే వరకు ధరలు తగ్గకపోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా కరోనా సమయంలో జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికే దళారులు ఒక మాఫియాగా మారి అమాంతంగా పథకం ప్రకారం ధరలు పెంచేశారని వినియోగదారులు వాదిస్తున్నారు, ఏదేమైనా అధికారులు వీరికి అడ్డుకట్ట వేసి ధరలను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గం 34వ వార్డు లో కొబ్బరితోట నూకమా%శీ%బ సంక్షేమ సేవా సంఘం ఏరియాలలో డ్రేనేజీ వర్క్ చేయించిన అనంతరం బ్రిజ్జు నిర్మాణ పనుల వివరాలు జివియంసి కాంట్రాక్టర్‌కు అలాగే జివియంసి సిబ్బంది ని అడిగిన తెలుసుకున్న 34వ వార్డు ప్రజా సేవకురాలు తోట పద్మావతి . . .ఈ యొక్క కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్హారి మసాలాస్ కు అభినందనలు తెలిపిన గంట శ్రీనివాసరావు. ఆంధ్ర ప్రదేశ్ మొత్తానికి సూపర్ స్టాకిస్టు గా మల్హారి మసాలాస్ కు ప్రముఖ ఈవెంట్ మేనేజర్ వీరుమామ తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ కు అనుగుణంగా కేవలం 5 రూపాయల నుండి కూడా మసాలాలు అందించే విధంగా సుమారు 43 రకాల మసాలాలు అందిస్తున్న మల్హారి ఆంధ్ర ప్రజలలో భాగం అవుతుందని, ఒక రేడియో జాకీ గా,ఈవెంట్ మేనేజర్ గా,ప్రజల నాడి పట్టుకున్న తమ్ముడు వీరుమామ ఇందులో కూడా విజయం సాధిస్తారని అభినందనలు తెలిపారు.

# మత్స్య సంపద పెంచేందుకే వీటి ఏర్పాటు: మంత్రి

నెల్లూరు: కేంద్రం సహకారంతో జువ్వలదిన్నె వద్ద రూ. 280 కోట్లతో ఫిషింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ తెలిపారు. బుధవారం ఆయన మీడయాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 4 ఫిషింగ్ హార్బర్లు, 8 ఫిష్ ల్యాండ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రెండేళ్లలో పనులు పూర్తి చేసి మత్స్యకారులకు అందిస్తామన్నారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులు పెంచి మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. తీరంలోని 9 జిల్లాల్లో మత్స్య సంసపదను పెంచేందుకే ఈ సెంటర్లను ఏర్పాటు అని ఆయన తెలిపారు. అలాగే నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. త్వరలో రామాయపట్నం పోర్టు పనులు కూడా పూర్తి చేస్తామన్నారు.

మత్స్య, ఆక్వా రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఫిషింగ్ హార్బర్‌కు అనుబంధంగా ప్రాసెసింగ్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

### నేడు వై.యస్.ఆర్.వాహనమిత్ర ప్రారంభం

శ్రీకాకుళం : నేడు వై.యస్.ఆర్.వాహన మిత్ర పథకాన్ని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారు. వాహన మిత్ర పథకం ద్వారా స్వంత వాహనాలు కలిగిన ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.10 వేలు వంతున వారి బ్యాంకు ఖాతాల్లోకి జమకాబడతాయి. జిల్లాలో 14,973 మంది ఈ పథకం ద్వారా లబ్ధిపొందనున్నారు. రాష్ట్రంలో వై.యస్.ఆర్.వాహన మిత్ర పథకం ద్వారా శ్రీకాకుళం జిల్లాలో అధిక శాతం మంది లబ్ధిపొందుతున్నారు.

# వైద్య కళాశాల ఏర్పాటుకు త్వరలో టెండర్లు

***- అనకాపల్లి మండలం గొలగాం గ్రామం లో 32 ఎకరాల భూమి పరిశీలన***
***- ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వైద్యకళాశాలల ఏర్పాటు***
***- రాష్ట్రవ్యాప్తంగా 27 వైద్య కళాశాలల ఏర్పాటు***
***- అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా చర్యలు***
***- జులై నెలలో అన్ని మండలాలకు 104, 108 అంబులెన్సులు***
***- ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్***





అనకాపల్లి : ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహనరెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు నియోజకవర్గాలలో వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) తెలిపారు. బుధవారం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం కార్పోరేట్ వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని చెప్పారు. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి శ్రీరాకం చుట్టారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 27 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 24 గంటలూ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టామని దీని కోసం రూ.16 వేల కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై నెల నుండి అన్ని మండలాల్లో 104, 108 సర్వీసులను ప్రారంభించేదుకు 1060 వాహనాలు సిద్ధం చేశామని తెలిపారు. అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ధర్మాన కృష్ణదాస్, ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు, పార్లమెంటు సభ్యులు డా. బీశెట్టి సత్యవతి, జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్, శాసన సభ్యులు గుడివాడ అమర్ నాథ్, కరణం ధర్మశ్రీ, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టరు, పార్లమెంటుసభ్యులు, అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమరనాథ్, గొలగాం గ్రామంలో వైద్యకళాశాల ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు.

# క్వారంటైన్‌లో ఉన్న వారికి భోజనాలు అందజేత



గొలుగొండ : గొలుగొండ మండలం కేడిపేట అంగన్వాడీ సెక్టార్ అంగన్వాడీ కార్య కర్తల ఆధ్వర్యంలో బుధవారం కేడి పేట క్వారంటైన్‌లో ఉన్న 21 మందికి నాణ్యమైన భోజనా లను అంద జేశారు. కేడిపేట పిహెచ్‌సి వైద్యాధికారి ప్రగతి, రెవెన్యూ అధికారుల చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యదర్శి సిహెచ్.మంగతాయి, ఆర్ఐ గోవింద రావు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# తేలికపాటి వర్షంతో ఊపరిపీల్చుకున్న రైతన్నలు

గొలుగొండ : మండలంలో తేలికపాటి వర్షం పడడంతో రైతన్నలు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అంతేకాకుండా రైతులకు వరి నారుమళ్ల తయారు చేసుకోవడానికి ఎంతగానో ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు పచ్చిమిర్చి పత్తి విత్తనాలు వేయడానికి కూడా ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు. ఈ సంవత్సరం కేడీపేట రైతులు పత్తి వేయటానికి ఎంతగానో ముందంజలో ఉన్నారు. అలాగే సాలికమల్లవరం, జోగుంపేట, జమ్మాదేవిపేట గ్రామాల్లో రైతులు మిర్చి పంట వేయడానికి ఆసక్తి చూపుతున్నారు.

# లాక్‌డౌన్‌తో ఉపాధి కోల్పోయిన నాయీ బ్రాహ్మణునికి వృత్తి సామగ్రిని అందజేసిన వానపల్లి రవికుమార్



విశాఖపట్నం : 31వ వార్డ్ కృష్ణా గార్డెన్స్ లో ఉన్న నాయీబ్రాహ్మణ డు కళ్లేపల్లి రామారావు కరోనా లాక్ డౌన్ వల్ల ఉపాధి కోల్పోయాడు. అతని వద్ద ఉన్న వృత్తి సామగ్రి పాడైపోవడం వల్ల, జీవనాధారం లేక సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్, మాజీ కార్పొరేటర్ వానపల్లి రవి కుమార్‌ని ఆశ్రయించి క్రొత్త సామగ్రి ఇప్పించవల సిందిగా కోరగా తక్షణమే వృత్తి సామగ్రిని అతనికి అందచేశారు రవికుమార్. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్యదర్శి సారిపల్లి మహేష్, శ్రీనివాస్, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# నిరుపేద వైశ్యులకు నిత్యావసర సరుకులు అందించిన ఆర్యవైశ్య యువజన సంఘం



విశాఖపట్నం : కరోనా లాక్ డౌన్ నేపథ్యంలో ఉపాధి లేక మరియు చిరువ్యాపారులకు వ్యాపారాలు లేక ఆర్థిక కష్టాలు అనుభవిస్తున్న నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు విశాఖపట్నం ఆర్యవైశ్య యువజన సంఘం వారు నిత్యావసర సరుకులు అందించి ఆదుకున్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం వారి వాసవి భవన్ లో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులుశ్రీయుతులు గ్రంధి రామకృష్ణారావు, కంచర్ల జగదీశ్ మాట్లాడుతూ కరోనా వ్యాప్తి నిర్మూలన చర్యల్లో భాగంగా లాక్ డౌన్ సమయంలో రెక్కాడితే గాని డొక్కాడని బడుగుజీవులు, రోజువారీ కార్మికులు, జీవనోపాధి కోల్పోయి కష్టాలెదుర్కొంటున్న నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకుల బియ్యం, కందిపప్పు, మినపప్పు, నూనె, వంటి పది రకాల వస్తువులు అంది స్తున్నట్లు తెలిపారు. గత రెండు నెలలుగా లాక్ డౌన్ సమయంలో నిర్విరామంగా సేవలం దించిన పోలీసులకు, నిర్విరామంగా సేవ లందించిన పోలీసులకు, పారిశుధ్య కార్మి కులకు, వలస కూలీలకు, విలేకరులకు, నిరా శ్రయులకు ఆహారం, నిత్యావసర సరుకులు అందించి సహాయం జేసీనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులతో పాటు కోశాధికారి కృష్ణ మోహన్, దుర్గా నాగప్రసాద్, కట్టమూరి సూర్య నారాయణ, ఆర్యవైశ్య యువజన సంఘం జాయింట్ సెక్రటరీ దుర్గా నూకేశ్వరరావు, వి.వి.వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాటుబళ్లతో ఇసుక అక్రమ రవాణా

- ఐదుగురు పై కేసు నమోదు



దేవరాపల్లి : శారదానది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోద్ చేసినట్లు ఎస్ ఐ పి. నర్సింహమూర్తి తెలిపారు. మండలంలోని వెంకటరాజపురం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు నాటుబళ్లు ద్వారా శారదానది నుంచి ఇసుకను తరలిస్తుండగా దేవరాపల్లి సమీపంలోని సంత తోట వద్ద బుధవారం ఉదయం పట్టుపడ్డారన్నారు. తమకు అందిన సమాచారం మేరకు తమ సిబ్బంది అప్పల నాయుడు, ప్రసాద్ సహకారంతో ఐదు నాటుబళ్లు ను స్వాధీనం చేసుకొని ఐదుగురు పై కేసు నమోద్ చేశామన్నారు.

# పక్షులను రక్షించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి




భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ గ్రామంలో పర్యావరణ సమతుల్యత ను కాపాడటం లో పక్షులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని గుర్తించిన చిప్పాడ గ్రామ మనఊరు మన కుటుంబం యువజన సేవ సంఘం యువత పక్షులకు దాహార్తి తీర్చే కార్యక్రమము చేపట్టింది.వేసవి లో నీరు ఆహారం దొరకని పక్షులు ఇబ్బందులు దృష్టి లో ఉంచుకుని ఊరంతా ఐక్యమై ఇంటి దాబాలపై ఆహారం, ప్రమీదలు తో నీటిని పెట్టి వాటి ని పరిరక్షించాలని కంకణం కట్టుకున్నారు.500 మట్టి ప్రమీదలు ప్రతి ఇంటికి ఇస్తూ పర్యవరణం లో పక్షుల పాత్ర క్రిమి కీటకాలు,చీడ పీడల ను నివారించటంలో రైతులకు సహాయ పడ తాయని వివరించారు. వ్యవసాయం పై చీడ పీడలు నివారణకు హానికరక క్రిమి సంహార ఔషధ ము లు ఫెర్టిలిజర్స్ వాడటం వలన పర్యావరణం కలుషితం అవుతుందని వివరించారు. ఇంటింటికి ప్రమీదలు పంచి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

పక్షులను రక్షించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని నినాదాలు చేశారు.ఒక గ్రామంలో మొదలయిన ఈ పక్షుల రక్షణ ఉద్యమం అన్ని గ్రామాలలో చేపడితే దేశం మొత్తం పక్షులు రక్షింపబడ తాయని తద్వారా ప్రస్తుత భారతదేశం లో మిడతలు దండు వంటి సమస్యలు పునరావృతం కావు అనే సత్యాన్ని అందరూ గ్రహించాలని కోరారు.

ఈ కార్యక్రమం లో చిప్పాడ మన ఊరు మన కుటుంబం యువజన సేవా సంఘం సభ్యులు, యువ కులు, మాజీ సైనికులు, ప్రజలు పాల్గొన్నారు.

## 5న డయల్ యువర్ యూనివర్సిటీ

**విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమివ్వనున్న అధికారులు**

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతీ నెల మెదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 5వ తేదీ ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తన సందేహాలకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుదని పరిపాలనా విభాగం డిఆర్ ఎం.వి.ఎస్.ఎన్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు పంపిణీ



దేవరాపల్లి : సచివాలయాలు ద్వారా అంగన్వాడీలకు సరుకులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు బియ్యం, పప్పు, నూనె, గోదంపిండి అందజేశారు.

మండల కేంద్రం దేవరాపల్లిలోని ద్రోణంరాజు ఆడిటోరియం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు సరు కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్. సుబ్బలక్ష్మి, ఐ సి డి ఎస్. పి ఓ ఆర్. ఉమాదేవి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, డాక్టర్ సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యానాం సమస్యలపై పరిష్కారానికి జగన్ హామీ

**- అంతర్ రాష్ట్ర అంశాలపై చర్చ - జగన్ మంచి పాలన అందిస్తారు : పుదుచ్చేరి మంత్రి మల్లాడి**



యానాం : తూర్పుగోదవరి జిల్లాలోని అంతర భూబాగాంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గనికి సంబంధించి అంతర్ రాష్ట్ర సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామి ఇచ్చారని యానాం ఎమ్మెల్యే, పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. అమరావతిలోని తాడేపలిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో బేటీ అయ్యారు. ముందుగా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సంవత్సరకాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో నెంబర్ వన్ స్థానంలో ఉన్నారని జగన్ను అభినందించారు. సీఎంతో విందు ఆనంతరం సుమారు రెండు గంటల పాటు ఏకాంత్తంగా సమావేశం జరిగింది. ఈ అంశాలను యానాం పాత్రికేయులకు వివరించారు. ముఖ్యంగా అంతా రాష్ట్రలకు సంబందించిన అంశాలను జగన్ దృష్టికి తీసుకు వెళ్ళారు. ముఖ్యంగా అంతర్ రాష్ట్రంలో ఉన్న రైతులకు న్యాయం చేయ్యలని , ఇసుక వివాదం పరిష్కరించాలని కోరమన్నారు. అదేవిధంగా గతంలో ఇచ్చిన యానం సమస్యలు , ప్రస్తుత సమాన్యలను నూటికి నూరుశాతం పరిష్కరిస్తానని జగన్ హామి ఇప్పటం జరిగింది. అదేవిదంగా యానాం సమస్యలపై సీఎం జగన్ తక్షణం స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు మంచి పాలన అందించిన న్నారని మంత్రి మల్లాడి అన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రన్ని సీఎం జగన్‌ను అందించారు.

# ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ రఘువర్మ దృష్టికి ఉపాధ్యాయ సమస్యలు



ఉపాధ్యాయ సమస్యలపై ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పి. రఘువర్మ కు వినతి పత్రం అందిస్తున్న చోడవరం ఏపీటీఎఫ్ నాయకులు

చోడవరం : పట్టణంలోని విద్య వనరుల కేంద్రాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ బుధవారం సందర్శించారు.

ఈ సందర్భంగా స్థానిక ఏపిటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేశారు. ముఖ్యముగా త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ లో కరోనా దృష్ట్యా 50 ఏళ్లు పైబడిన ఉపాధ్యా యులకు డ్యూటీలో మినహాయింపు ఇవ్వాలని, పాఠశాలలు తెరిచేలోగా బదిలీలు చేపట్టాలని, ఈలోగా పదోన్నతులు కల్పించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మనబడి నాడు నేడు కార్యక్రమాలలో ఉపాధ్యాయుల పాత్ర తగ్గించాలని, మార్చి పిల్లలకు సంబంధించి మిగిలిన జీతం చెల్లించాలని, అలాగే సుదీర్ఘ కాలంగా ఉన్న ఉపాధ్యాయుల ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్జీవో పి అచ్యుత రావు తో పాటు, ఏపిటిఎఫ్ నాయకులు గోల్డ్ శ్రీనివాసరావు, మహాలక్ష్మి నాయుడు, కొండలరావు, సత్యనారాయణ, శ్రీనివాస రావు, రఫీ, వీరభద్ర రావు, నాగేష్ చిరంజీవి, మదీనా తదితరులు పాల్గొన్నారు.

**LOSS OF PASSPORT**

I, SEKHARAMANTRI SUJATHA W/O SEKHARAMANTRI VENKATESWARA RAO, Residing at 10-9, YELLAPUVANIPALEM, GOPALAPATNAM, VISAKHAPATNAM, AP 530027 hereby declare that I lost my original Passport No. S0952162,Issued on 26" MARCH, 2018 by Passport Office, Visakhapatnam, Valid upto: 25'" MARCH, 2028 while was traveling by motor cycle from my house Yellapuvanipalem to Gopalapatnam, Visakhapatnam for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact 8500368776.

# విఆర్ఏలుకు మోటూరు సన్యాశినాయుడు చేయూత



పరవాడ : మండలములో గల విఆర్ ఏలుకు జనసేన అనకాపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మోటూరు సన్యాశినాయుడు చేయూతగా నిలిచారు.అయన సొంత నిదిలుతో నిత్యావసర సరుకులు మరియు కాయగూరలూ సమకూర్చారు. వీటిని బుధవారము స్థానిక తహశీల్దార్ గంగాధర్ రావు,మోటూరుసన్యాశినాయుడు చేతులు మీదగా 5కేజిలు బియ్యం, కేజి గోదమ పిండి, అయిల్ ప్యాకెట్ ,కేజి పంచదార,కేజి కందిపప్పు మరియుకాయగూరలున విఆర్ ఏలుకు అందజేశారు. అనంతరము మోటూరు సన్యాశినాయుడు మాట్లడుతూ కరోనా లాక్ డౌన్ వల్ల ఉపాది కోల్పోయిన మండలములో గల విఆర్ ఏలుకు తమకు తోచిన సాయం చేసామనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

79వ వార్డు జనసైనికులు సర్వసిద్ది సన్యాశిరాజు, పరవాడ జనసైనికుడు చుక్కనాగు, బలిరెడ్డి సతీష్ ,సాలాపుశివ,గొల్లవెల్లి రాజు, పైలశ్రీను, హరి తదితరులు పాల్గొన్నారు.

# అడ్డూరులో నీటి ఎద్దడి నివారణకు బోర్‌వెల్ ఏర్పాటు



అడ్డూరు లో బోర్వెల్ పనులు ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు సిమ్ము నాయుడు

చోడవరం: మండలంలోని అడ్డూరు గ్రామంలో కళ్ళ ల వద్ద వేసవిలో నీటి ఎద్దడి నివారణకు బోర్వెల్ పనులను బుధవారం స్థానిక వైసిపి సీనియర్ నాయకులు సిమ్మి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా రైతులకు అందుబాటులో బోర్ వెల్స్ చేయించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలతో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ సంరక్షణలో 6 సంవత్సరాలు


డా.ఉమేష్ మహాన్‌శెట్టి

విశాఖపట్నం : భారతదేశపు గొప్ప అనుభౌతిక శాస్త్రవేత్త హోమీబాబా పేరిట టాటా మెమోరియల్ సెంటర్ వారు విశాఖపట్నంలోని అగనంపూడి గ్రామం వద్ద ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రాధమిక సౌకర్యా సంస్థ (ఎపిఐఐసి) వారు కేటాయించిన 77 ఎకరాల స్థలంలో హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ ప్రారంభించి నేటికి ఆరు సంవత్సరములు పూర్తయినవి. ఆరేళ్ళక్రితం అవుట్ పేషెంట్లు విభాగం ఆరంభించి డేకేర్ సేవలు మరియు రోగనిర్ధారణ సేవలు అందిస్తుంది. ఈనాడు హోమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ (HBCHRC) బహుళ విభాగాలో క్యాన్సర్ స్పెషాలిటీలలో సంరక్షణను అందించే విశిష్ఠ నైపుణ్యతను కలిగిన వైద్యులు మరియు నర్సులకు నిలయంగా రోగుల సంరక్షణలో వైద్య నిరతిని మరియు భావోద్వేగాలను పాటిస్తున్నది.HBCHRC ప్రారంభించిన నాటినుండి పాలిమేటివ్ సంరక్షణ సేవలను నిరంతరం సంరక్షణ సజావుగా సాగుటకు అంకాజీ సంరక్షణలో విలీనం చేసారు. ఆరు సంవత్సరాలు క్రితం విశాఖపట్నం నగరంలో HBCHRC ప్రారంభించినపుడు ఇది క్యాన్సర్ సంరక్షణలో మార్పు తెస్తుందని మాకు తొసు అని మాజీ డైరెక్టర్ డాక్టర్ డి.రఘునాధరావు అన్నారు. మా రోగుల చికిత్స మరియు సంరక్షణ కొరకు మేము సాధించిన పురోగతి సర్వసాధారణమైనదికాదు. గడచిన ఆరు సంవత్సరా కాంలో విశాఖపట్నంలోని రోగులు కొరకు మా వైద్యులు, నర్సులు, సంరక్షకులు మరియు సిబ్బంది అందించిన సేవలు అపారమైనవి మరియు అధ్భుతమైనవని డాక్టర్ రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక ప్రముఖ క్యాన్సర్ సంరక్షణా కేంద్రంగా పురోభివృద్ధి చెందటం మాకు ఎంతో గర్వకారణంగా ఉంది అని ఆయన చెప్పారు.

గడచిన సంవత్సరా కాలంలో చేపట్టిన అతిపెద్ద చొరవ క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు నివారణ కార్యక్రమం (తల్లి కూతురు జంటలు ), తల్లి గర్భాశయ మరియు రొమ్ము క్యాన్సర్ కొరకు పరీక్షించ బడుతుంది మరియు కూతురుకు గర్భాశయ క్యాన్సర్ నుండి సంరక్షణ కొరకు హ్యూమన్ పాపిల్లో వైరస్ టీకా ఇవ్వబడుతుంది.

ఇటీవలే క్యాన్సర్ సంరక్షణ సేవలు కొత్త అవుట్ పేషంట్ విభాగం ఆరు గదులు తో సహా విస్తరించటమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం జాబితాలో చేరినది మరియు అనేక పబ్లిక్ రంగ సంస్థ లు అనగా విశాఖపట్నం పోర్టు ట్రస్టు మరియు రాష్ట్రీయ ఇస్పాత్ నిగామ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్ ప్లాంట్) వంటి బ్దిదారులు చేరటమైనది.

ఈ కార్యక్రమంనకు ముందు రోజున చెట్ల పెంపకం మరియు కోవిడ్'19 గురించిన అవగాహన కార్యక్రమా లు నిర్వహించారు. క్యాన్సర్ హాస్పిటల్ ఆరవ సంస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ డె%రెక్టర్ డాక్టర్ శ్రీ ఉమేష్ మహాన్‌షెట్టి తమ భవిష్యత్ కార్యచరణను వివరించారు. ఏకరీతి క్యాన్సర్ చికిత్సా ప్రమాణా లు అన్నింటిని ఒకేచోట అమలు పరచుట కొరకు టాటా మెమోరియల్ సెంటర్ చొరవ తీసుకుంటుంది. సమగ్ర క్యాన్సర్ ల క్ష్యసాధనకు అవసరమైన ప్రధాన హాస్పిటల్ కూడా రాబోయే కొద్ది నెల లో పూర్తి కావచ్చని ఆశాభావం వ్యక్తంచేసారు.2018 జనాభా లెక్కల తో పోలిస్తే, రిజిస్ట్రేషన్ మరియు అన్ని రకాల సేవలో 25% పెరుగుదల ఉన్నది. పూర్తి హాస్పిటల్ పనిచేయుట ప్రారంభమైతే, ఉత్తరతీరపు ఆంధ్ర, గోదావరి, కృష్ణా మరియు గుంటూరు జిల్లాల , ఒడిశా,ఝార్ఖండ్ , బీహార్ రాష్ట్రాలు మరియు బంగ్లాదేశ్ నుండి సుమారు 12000 నుండి 15000 క్యాన్సర్ రోగులు కు లబ్ధి చేకూరుతుందని చెప్పారు.ఈ ప్రాంతంలో కమ్యూనిటీ స్థాయిలో అత్యున్నతమైన క్యాన్సర్ చికిత్స కొరకు నివారణ, స్క్రీనింగ్ మరియు సరసమైన విధానాలు చేపట్టుటకు హబ్ అండ్ స్టోక్ మోడల్ ఆధారిత చిన్న పరిధి కేంద్రాల ను కూడా మేము నిర్వహిస్తాము దీనిని టాటా మెమోరియల్ సెంటర్ ఆఫ్ ది ఈస్ట్‌గా అభివృద్ధి పరిచే దిశగా పనిచేయడం ద్వారా ప్రతి రోగి సంరక్షన నుండి నయంవరకు వారు ఆశించిన చికిత్సను పొందుతారు. మా రోగు మరియు వార కుటుంబాల కొరకు క్యాన్సర్ ఔషధం (మెడిసిన్) యొక్క అభివృద్ధికి రాబోయే కాలంలో మేము నాయకత్వం వహిస్తాము.

ఇంకా డాక్టర్ మహాన్ షెట్టి మాట్లాడుతూ Echo ఇండియా ప్రాజెక్ట్ వారిచే ప్రాంతీయ హబ్‌గా గుర్తింపు పొందిన తర్వాత ఐ.సి.ఎమ్.ఆర్ ' ఎన్ఐసిఆర్ న్యూ ఢల్లీ సహకారంతో నర్సుల కు క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు నివారణలో ఆన్‌లె%న్ శిక్షణ ఇవ్వటంలో పైలెట్ జుషష్ట్రశీ ప్రాజెక్టు ప్రారంభించాము అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రధానంగా పేరిఫెరల్ ఆరోగ్య సంరక్షణ సంస్థకు ఇచ్చే ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రధాన లక్ష్యం క్యాన్సర్‌ను ముందస్తుగా కనుగొనడం, తద్వారా వారికి ప్రారంభ దశలోనే ఉత్తమ చికిత్సను అందించుటకు వీలవుతుంది మరియు క్యాన్సర్ నివారణ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

ఈ ప్రాజెక్టు ఏర్పాటునకు ఉదారంగా సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి మరియు తాత్కాలికమైన ప్రాధమిక సౌకర్యాలు అభివృద్ధికి మరియు రోగి సంబంధిత కార్యకలాపము కొరకు దాతృత్వంతో విరాళాలు మరియు తమ మద్దతు అందించిన పరోపకారులు (దాతలు ) మరియు సంస్థ/ఫౌండేషన్స్ అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్‌జి పాలిమర్స్ ఘటనపై ఈనెల 5న అంతర్జాతీయ నిరసన

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు**

విశాఖపట్నం : ఎల్‌జిపాలిమర్స్‌లో స్టైరిన్ లీకేజీ ఘటనపై ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా శుక్రవారం అంతర్జాతీయ నిరసన జరగనున్నట్లు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు తెలిపారు.

బుధవారం సాయంత్రం దక్షిణ కొరియా, నేపాల్, హాంకాంగ్, ఇండియా (గుజరాత్ హెల్త్ నెటవర్క్) దేశాల ప్రతినిధులతో సిఐటియు నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఎల్‌జిపాలిమర్స్ ఘటన భోపాల్ గ్యాస్ లీకేజీ ఘటనతో సమానమైందని ప్రతినిధులు భావించారు. భోపాల్ గ్యాస్ లీకేజీతో తీవ్ర నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఎల్‌జి పాలిమర్స్ తరహా ప్రమాదాలు పునారావృతంకాకుండా వుండాలంటే అంతర్జాతీయ సంఘీభావంతో కలిసి పోరాడాలని భావించారు. కరోనా సమస్య తర్వాత విశాఖపట్నంలో అంతర్జాతీయ సదస్సు కూడా నిర్వహించాలని అవగాహనకు వచ్చారు.

దాదాపు పది దేశాలలో నిరసన కార్యక్రమాలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కాన్ఫరెన్స్‌లో దక్షిణ కొరియాకు చెందిన డాక్టర్ యూంగ్, ప్రొపెసర్ డోమ్‌పీక్, డాక్టర్ జొడిగెంగి, నేపాల్ నుంచి రామ్ చరిరా షా, ఇండినా నుంచి జగదీష్ పటేల్, ఒమాన జార్జ్, ప్రదీప్‌పాన్, హాంకాంగ్ నుంచి నోయల్ కొలినా పాల్గొన్నారు. విశాఖ నగరంలో అదే రోజు ఎల్‌జిపాలిమర్స్ కంపెనీ నుంచి భౌతికదూరం పాటిస్తూ ఎల్‌జిపాలిమర్స్ బాధితుల సంఘం, ప్రజా సంఘాల నేతృత్వంలో మానవహారం చేపడుతున్నట్లు సిఐటియు నగర అధ్యక్ష, ఆర్‌కెఎస్‌వి కుమార్, ఎం.జగ్గునాయుడు, సిపిఎం నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు తెలిపారు.

# శ్రీ రామాయణ ప్రవచనాలు భక్తకోటికి 'శ్రీరామరక్ష' : శశి ద్రోణంరాజు శ్రీనివాస్



విశాఖపట్నం : శ్రీ రామాయణ ప్రవచనాలు భక్తకోటికి.. 'శ్రీరామ రక్ష' అని.. శశి ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు.

వివేకానంద సంస్థ మహిళా సభ్యులకు రామాయణ ప్రవచనాలు, రామకృష్ణ పరమ హంస, వివేకానందుని గురించి శశి ద్రోణంరాజు శ్రీనివాస్ బోధించారు.

శశి ద్రోణంరాజు శ్రీనివాస్.. పారాయణం చేసిన.. శ్రీ రామాయణ ప్రవచనాలు వింటూ..సంస్థ మహిళా సభ్యులు 75 రోజులుగా ఉత్సాహంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రవచనాల్లో.. మమేకమై.. సేవాకార్యక్రమాల్లో... అలుపెరగకుండా.. అహర్నిశలు మహిళా సభ్యులు శ్రమిస్తున్నారు.

కరోనా విజృంభిస్తోన్న ఈ ప్రమాదకర సమయంలో భయపడకుండా ప్రతిరోజు వేలాది మందికి అన్నం పెడుతున్న మహిళా సభ్యులు ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

వేకువజాము మూడు గంటలకే నిద్రలేచి, వంటలు ప్రారంభించి, ఆహార పొట్లాలు ప్యాకింగ్ చేస్తూ, బియ్యము, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు పేదలకు అందిస్తూ.. ఇలా రోజంతా కష్టపడుతూ... వేలాది నిరుపేద కుటుంబాల.. కడుపు నింపుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా శశి ద్రోణంరాజు శ్రీనివాస్ ను మహిళా సభ్యులు ఘనంగా సత్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు.

డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులకు

# ఈ-సర్వీసెస్ పై శిక్షణా కార్యక్రమం





అనంతగిరి : అనంతగిరి మండలంలో డిజిటల్/వెలిఫేర్ అసిస్టెంట్‌లు, పంచాయితీ కార్యదర్శి లకు ఈ. సర్వీసెస్ పై శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఎమ్.పి.డి. ఓ, అనంతగిరి ఉపాధిహామీ పథకం అమలు పై బుధవారం అనంతగిరి క్లస్టర్ లో క్షేత్ర స్థాయి పనులు ప్రగతి,లేబర్ బడ్జెట్ తదితర అంశాలపై ఫీల్డ్ అసిస్టెంట్ లు,టెక్నికల్ అసిస్టెంట్ల తో స్థానిక "వెలుగు"సామాజిక భవనంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బాగ్యారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, యు. కూర్మా రావు, ఏ.పి.ఓ పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

# కరోనా సాయం అందించి ఆదుకోండి

- జైభీమ్ భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్



దేవరాపల్లి : లాక్‌డౌన్ కారణంగా గత కొన్ని నెలలుగా ఉపాధి లేక అల్లాడుతున్న తమకు కరోనా సాయం అందించి ఆదుకోవాలని జైభీమ్ భవననిర్మాణ కార్మిక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ జె. రమేష్ బాబుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాయి సింహాద్రప్పుడు మాట్లాడుతూ కరోనా మూడు నెలలు కాలంలో పనులు లేక భవన నిర్మాణ కార్మిక కుటుంబాలు రోడ్డు న పడ్డాయన్నారు. ఒక పక్క కరోనా మరో పక్క ఇసుక కొరత కారణంగా భవననిర్మాణ రంగం కుదేలైందన్నారు.

ఇప్పటికేనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి జైభీమ్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పోటేల అచ్చిబాబు, సన్యాసిరావు, సబ్బవరపు కొండలరావు, కాట పల్లి అచ్చిబాబు, కొమ్మనాపల్లి అమ్మతల్లి, కాటపల్లి లక్ష్మణ్ తది తరులు పాల్గొన్నారు.

# 'యూనివర్సిటీ విద్యాలయం మాత్రమే కాదు దేవాలయం వంటిది

**వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్**




విశాఖ సిటీ : ఆంధ్రా యూనివర్సిటీ లో ప్రొఫెసర్ పి.ప్రేమా నందం, రిజిస్ట్రారర్ కృష్ణ మోహన్ మధ్య జరిగిన సున్నితమైన అంశాలని రాజకీయ కోణంలో చూడడం సబబు కాదని వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. యూనివర్సిటీ లాంటి కుటుంబంలో జరిగిన విషయాల పట్ల టీడీపీ నాయకులు, లోకేష్ వంటి వారు మాట్లాడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

సోషల్ మీడియా ట్విట్టర్ వంటి వేదికల ద్వారా చంద్రబాబు, లోకేష్ మాట్లాడి, కులాల మధ్య, వర్గాల మధ్య విద్వేషాలు ప్రేరేపించడం మాను కోవాలని హితవు పలికారు.

చిన్న చిన్న విషయాలను సైతం భూతద్దం లో చూపించి ఏమి సాధిస్తారో అర్ధం కావటం లేదని, ప్రజలు తగిన బుద్ధి చెప్పిన టీడీపీ కి మార్పు రాలేదని అన్నారు. ప్రొఫెసర్ పి. ప్రేమానందం మాట్లాడుతూ ఆంధ్రా యూని వర్సిటీ తల్లి లాంటిదని, మా మధ్య ఏమైనా ఉంటే పరిష్కరిం చుకుం టామని రాజకీయం రంగు పులమటం తగదని అన్నారు.

# కూరగాయలు వ్యాపారులకు న్యాయం చేయాలి




తమకు న్యాయం చేయాలంటూ నిరసన తెలుపుతున్న రైతు బజార్ కూరగాయల వ్యాపారులు

చోడవరం: రైతుబజార్‌లో కూర గాయల వ్యాపారం చేస్తున్న మాకు ప్రభుత్వం న్యాయం చేయాలంటూ వ్యాపారులు కోరారు. రైతు బజార్ కూరగాయల వ్యాపారులను మార్కెట్ కమిటీ వద్దకు తరలించాలి అంటూ తీసుకున్న నిర్ణయంపై రోజు వ్యాపారులు తమ నిరసనను తెలిపారు.

మార్కెట్ యార్డ్ కు కూర గాయల వ్యాపారం గిరాకీ తగ్గి పూర్తిగా నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా కారణంగా ఇప్పటికే లేక తీవ్రంగా నష్టపోయా మని, వ్యాపారాలు సాగించే కొనేం దుకు తీసుకున్న చిన్నచిన్న అప్పులు వడ్డీలతో ముంచుకు వస్తున్నాయని వాపోయారు.

దీంతో కుటుంబ పోషణ మరింత భారంగా మారుతుందన్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు కల్పించుకొని సమస్యను తక్షణం పరిష్కరించి రైతు బజార్ లోనే తాము వ్యాపారాలు చేసుకునే విధంగా చేయా లని ఈ సందర్భంగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.



విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు ఇటీవల యల్‌జి పాలిమర్ ప్లాంట్ నుండి టాక్సిక్ గ్యాస్ లీకేజీ వలన మరణించిన యలమంచిలి కనకరాజు, యాంకీయమ్మ, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతి చెందిన వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఆర్థిక సహాయన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు టీడీపీ నాయకులు కె.వి.బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో బిర్యాని ప్యాకెట్లు పంపిణీ



యానాం : కరోనా వైరస్ వలన దేశములో లాక్ డౌన్ విధించడంతో కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గం లోని పలు చెక్ పోస్ట్ లు దగ్గర విధులు నిర్వహిస్తున్న పోలీస్ ,ఇతర ప్రభుత్వ సిబ్బందికి బిర్యాని ప్యాకెట్లు దాతల సహకా రంతో అందించే కార్య క్రమాన్ని బుధవారం నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో పాల్గొన్న పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు చేతుల మీదుగా బిర్యానీ ప్యాకెట్లు స్థానిక వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర గల చెక్ పోస్ట్ సిబ్బందికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో దాతలు వి పి సి సినీ థియేటర్స్ అధినేత నడింపల్లి వెంకట రాజు (బుజ్జి రాజు), ఫ్రెండ్స్ సర్కిల్ కర్ని డి ఈశ్వర్ రావు బ్రదర్స్ ,దాసరి శ్రీనివాసరావు, గుండా బత్తుల నాయుడు ,కొల్లు నాగేశ్వరరావు, బత్తుల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనంతా దోపిడీ మయం : అంబటి



తాడేపల్లి: ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలుగుదేశం పార్టీ పతనం దిశగా వెళుతోందని ఆయన విమర్శించారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. దేశంలో ఉన్న సీఎంలలో వైఎస్ జగన్ నాలుగో స్థానంలో ఉన్నారు. టీడీపీ నేతలే దిగజారుడు విమర్శలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు చూసి టీడీపీలో ఆందోళన మొదలైంది. చంద్రబాబు రోజు రోజుకు పతనం అవుతోంటే.. ముఖ్యమంత్రి ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు. ఏడాది కాలంలో వివిధ సంక్షేమ కార్యక్రమాల కోసం రూ. 40, 130 కోట్లను 3.57 కోట్ల లబ్దిదారులకు అందచేశాం. ప్రజా వ్యతిరేక పాలన చేశారు కాబట్టే ప్రజలు ఆ పార్టీకి 23 స్థానాలు ఇచ్చారు. చంద్రబాబు ఔట్ డేటెడ్ అయ్యారు. ఇక ఆయన వారసుడిగా లోకేష్ అప్‌డేట్ కాలేకపోతున్నారు. చంద్రబాబు పాలనంతా దోపిడీ మయం.. వేల కోట్లు గంగలో పోశారు. ఆయన పాలనలో రూ.15 వేల కోట్లు బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక ఆ బకాయిలు తీర్చారు. చంద్రబాబు ఎన్ని జన్మలెత్తినా తిరిగి అధికారంలోకి రాలేరు. కరోనా విషయంలో 4 లక్షల టెస్టులు చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. కేంద్ర ప్రభుత్వం అభినందించినా చంద్రబాబు మాత్రం జూమ్ కూతలు కూస్తున్నారు. సీ ఓటర్ సర్వేలో సీఎం జగన్ నాలుగో స్థానంలో నిలిచిన విషయం చంద్రబాబు గమనించడం లేదా..?. న్యాయస్థానాలపై మాకు అపారమైన గౌరవం ఉంది.

ప్రభుత్వ కార్యాలయాలకు రంగుల విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం వ్యవహరిస్తుంది. చంద్రబాబు మాకు చెప్పాల్సిన అవసరం లేదు. లేక్‌వ్యూ గెస్ట్ హౌస్, హైదరాబాదులోని ఎల్ బ్లాకు కోసం చంద్రబాబు పెట్టిన ఖర్చు వసూలు చేయాలంటే చాలా ఉంటుంది.



**5వ. వార్డు లో వాహన మిత్ర ఆటో కార్మికులకు ప్రగతి భారత్ ఫౌండేషన్ సహకారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి. అలుపనకనకరెడ్డి ఆధ్వర్యంలో304మంది ఆటో డ్రైవర్లకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ యొక్క కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త, వియంఆర్‌డిఎ చైర్మన్, ద్రోణంరాజు శ్రీనివాస్ , పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ. వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**

# ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీ - ఇంతవరకు సాధించిన ప్రగతి

న్యూఢిల్లీ : ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీ కింద సుమారు 42 కోట్ల మంది పేద ప్రజలకు దాదాపు 53,248 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం లభించింది.

ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీలో భాగంగా 1.70 కోట్ల రూపాయలతో మహిళలు, పేద వయో వృద్ధులు, రైతులకు ఉచిత ఆహార ధాన్యాలు, నగదు చెల్లింపును ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్యాకేజీ యొక్క వేగవంతమైన అమలును నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీ (పి.ఎమ్.జి.కే.పి.) కింద సుమారు 42 కోట్ల మంది పేద ప్రజలు దాదాపు 53,248 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్వీకరించారు.

పి.ఎమ్.జి.కే.పి. లోని వివిధ విభాగాల క్రింద ఇప్పటివరకు సాధించిన పురోగతి వివరాలు వవ విధంగా ఉన్నాయి :

పి.ఎం.-కిసాన్ పథకం మొదటి విడత చెల్లింపుల కింద ను 8.19 కోట్ల మంది లబ్ధిదారులకు చెల్లించడానికి 16,394 కోట్ల రూపాయలు ఫ్రంట్ లోడ్ చేయబడింది.

మొదటి విడతగా 20.05 కోట్ల (98.33%) మహిళా జన ధన్ ఖాతాదారులకు 10,029 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది. 1వ వాయిదా కింద కస్టమర్ ప్రేరిత లావాదేవీల ద్వారా డెబిట్ చేయబడిన మహిళల పి.ఎమ్.జె.డి.వై. ఖాతాదారుల సంఖ్య 8.72 కోట్లు (44%). 2వ వాయిదా కింద 20.62 కోట్ల (100%) మహిళా ధన్ ఖాతాదారులకు 10,315 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. 2 వ విడత కింద కస్టమర్ ప్రేరిత లావాదేవీల ద్వారా డెబిట్ చేయబడిన మహిళల పి.ఎమ్.జె.డి.వై. ఖాతాదారుల సంఖ్య 9.7 కోట్లు (47%).

మొత్తం 2,814.5 కోట్ల రూపాయలను రెండు విడతలుగా సుమారు 2.81 కోట్ల మంది వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులకు పంపిణీ చేశారు. మొత్తం 2.81 కోట్ల మంది లబ్ధిదారులందరికీ రెండు వాయిదాలలో ఈ ప్రయోజనాలను బదిలీ చేయడం జరిగింది.

2.3 కోట్ల మంది భవన మరియు నిర్మాణ కార్మికులు 4,312.82 కోట్ల రూపాయల మేర ఆర్థిక సహాయం స్వీకరించారు.

ఇంతవరకు, 101 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను 36 రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు స్వీకరించాయి. 2020 ఏప్రిల్ నెలకు గాను 36 రాష్ట్రాలు / కేంద్రపాలితప్రాంతాలు 73.86 కోట్ల లబ్ధిదారులకు 36.93 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను పంపిణీ చేశాయి. 2020 మే నెలకు గాను 35 రాష్ట్రాలు / కేంద్రపాలితప్రాంతాలు 65.85 కోట్ల లబ్ధిదారులకు 32.92 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను పంపిణీ చేశాయి. 2020 జూన్ నెలకు గాను 17 రాష్ట్రాలు / కేంద్రపాలితప్రాంతాలు 7.16 కోట్ల లబ్ధిదారులకు 3.58 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను పంపిణీ చేశాయి. వివిధ రాష్ట్రాలు / కేంద్రపాలితప్రాంతాలకు 5.06 లక్షల మెట్రిక్ టన్నుల పప్పులు రవాణా చేయడం జరిగింది. మొత్తం 19.4 కోట్ల మంది లబ్దిదారులలో ఇంతవరకు 17.9 కోట్ల మంది లబ్దిదారులకు మొత్తం 1.91 లక్షల మెట్రిక్ టన్నుల పప్పులు అందజేయడం జరిగింది. పి.ఎం.యు.వై. పథకం కింద ఇప్పటివరకు మొత్తం 9.25 కోట్ల సిలిండర్లను బుక్ చేయగా, వీటిలో ఇప్పటి వరకు 8.58 కోట్ల పి.ఎం.యు.వై. ఉచిత సిలిండర్ లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. 16.1 లక్షల మంది ఈ.పి.ఎఫ్.ఓ. సభ్యులు తమ ఈ.పి.ఎఫ్. ఖాతాల నుండి 4,725 కోట్ల రూపాయల మేర తిరిగి చెల్లించనవసరం లేని అడ్వాన్స్‌ను ఆన్‌లైన్ ద్వారా తీసుకుని ప్రయోజనం పొందారు.

పెరిగిన రేటు 01-04-2020 తేదీ నుండి తెలియజేయబడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, 48.13 కోట్ల వ్యక్తి యొక్క పనిదినాలు సృష్టించబడ్డాయి. ఇంకా వేతనాలు మరియు సామగ్రి రెండింటిలో పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించడానికి 28,729 కోట్ల రూపాయలను రాష్ట్రాలకు విడుదల చేశారు.24% ఈ.పి.ఎఫ్. చందా 59.23 లక్షల ఉద్యోగుల ఖాతాలకు 895.09 కోట్ల రూపాయలు బదిలీ చేయడం జరిగింది.

## సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుకు

# బ్యాంకుల పాత్ర అత్యంత కీలకం



### జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్

విశాఖపట్నం : సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుకు బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డి సి సి మరియు డి ఎల్ ఆర్ సి మార్చి,ఖఎజా; జూన్ 2020 సమావేశాన్ని చైర్మన్ హోదాలో వ్యవసాయం అనుబంధ రంగాలు, ప్రభుత్వ పరంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎం ఎస్ ఎం ఈ లు ,స్వయం సహాయక సంఘాల రుణాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు తదితరాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా చేరాలంటే బ్యాంకుల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ముఖ్యంగా వ్యవసాయ, అనుబంధ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తోందని అన్నారు. ప్రతి బ్యాంకు ఎస్ఎల్బీసీ మార్గదర్శకాల ను పాటించాలన్నారు.

కోవిడ్ నియంత్రణలో భాగంగా అన్ని బ్యాంకులలో తప్పనిసరిగా భౌతిక దూరం పాటించటం , మాస్కులు, శానిటైజర్ లను వినియోగించేలా చర్యలు చేపట్టాల న్నారు. అన్ని ఏజెన్సీ ప్రాంత మండలాలలో తప్పనిసరిగా బ్రాంచీల తో పాటు ఏటీఎంలను ఏర్పాటు చేయాలన్నారు. కరోనా లాక్ డౌన్ నేపథ్యంలో బాగా నష్టపోయిన వ్యవసాయ, ఎం ఎస్ ఎం ఈ రంగాలకు బ్యాంక్ లు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. రైతుబంధు పథకంలో భాగంగా ఖరీఫ్ పంటలకు రుణ సౌకర్యాలనుకల్పించాలన్నారు. లాక్ డౌన్ కారణంగా ఆర్థిక సంక్షోభంలో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత బ్యాంకు లదే అన్నారు. చాలా వరకూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల ద్వారా రైతులకు ఉపాధి కల్పించడం జరుగుతున్నదన్నారు. ఖరీఫ్ సీజన్ కు అనుగుణంగా ఈ సంవత్సరం వర్షాలు ఆశించిన స్థాయిలో సమృద్ధిగా పడనున్నాయని కాబట్టి బ్యాంకులు రైతులకు ఇబ్బంది పెట్టకుండా ఋణాలను మంజూరు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాలను 739 గ్రామ సెక్రటేరియట్ లలో అనుబంధంగా ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా నాణ్యమైన ఐఎస్ఐ బ్రాండ్ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగంలో మెలుకువలు, నేల సారవంతం తదితర అంశాల పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పనులకు సంబంధించి బోర్ల తవ్వకాలకు , వ్యవసాయ పనిముట్ల కొనుగోలుకు రుణ సౌకర్యాలు కల్పించాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖ లైన ఉద్యాన ,పౌల్ట్రీ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు,ట్రాన్స్పోర్ట్ వాహనాలు, ప్యాకింగ్ లకు సంబంధించి రుణాలను అందించాలన్నారు. అతి పెద్ద తీర ప్రాంతం మత్స్యకార గ్రామాలు ఆక్వా రంగంపై ఆధారపడి ఉన్నాయని వారికి అవసరమైన ఋణాలను అందించాలన్నారు. రైతు భరోసా పథకం లో భాగంగా రైతు ఖాతాలో జమ అయిన నగదును పాత బాకీ లకు మినహాయించ కూడదని స్పష్టం చేశారు. ఎస్సీ , ఎస్టీ,బిసి, మైనారిటీ ల సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణాలను మంజూరు చేయాలన్నారు.స్వయం సహాయక గ్రూపులకు సంబంధించి సున్నా వడ్డీ పథకంలో భాగంగా సాధ్యమైనంత ఎక్కువమందికి రుణాలను మంజూరు చేయాలన్నారు. డి ఆర్ డి ఎ, మెప్మా ద్వారా స్వయం సహాయక గ్రూపులు కొన్ని లక్షల ల మాస్కును తయారు చేశారన్నారు. వైయస్సార్ నవోదయం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ కొత్త పరిశ్రమలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఎం ఎస్ ఎం ఈ లకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమం జూలై 8 వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 2020- 21 సంవత్సరాలలో గృహ నిర్మాణాలను చేపట్టే కార్యక్రమం కూడా మొదలు పెట్టనున్నారన్నారు. విద్యకు సంబంధించి అమ్మఒడి, వైయస్సార్ విద్య నేస్తం తదితరాలకు సంబంధించి తల్లుల అకౌంట్ లో ఆన్ లైన్ బ్యాంకింగ్ నిర్వహణ జరుగుతుందన్నారు.

లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనాథ్ ప్రసాద్ మాట్లాడుతూ మార్చి 2 020 నాటికీ వ్యవసాయ రంగంలో 4603.25 కోట్లకు గాను 5545.50 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ లకు 5487.77 కోట్లకు గాను 4848.47 కోట్లు, మొత్తం ప్రాధాన్యత రంగాలకు 12263.69 కోట్లకు గాను 12205.08 కోట్లు వివిధ బ్యాంకు లు సాధించాయ న్నారు. 2020-21 సం నికి గాను వ్యవసాయ రంగానికి 4630 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ రంగానికి 6000 కోట్లు, మొత్తం ప్రాధాన్యతా రంగాలకు 13830కోట్లు ను లక్ష్యంగా నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఎల్ డి ఎం జే ఎల్ ఎన్ మూర్తి, వ్యవసాయ శాఖ జెడి లీలావతి, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, జిల్లా పరిశ్రమల అధికారి రామలింగరాజు , గృహ నిర్మాణ శాఖ, పలు సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు, తదితరులు హాజరయ్యారు.

# జీవో నెంబర్ 3 రద్దు వల్ల ఆదివాసీలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వంతో చర్చించి న్యాయం జరిగే విధంగా చూస్తాం

### రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్



పాడేరు : రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ళ నాని కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. షెడ్యూల్ ప్రాంతాల్లో 100% ఉపాధ్యాయ నియామకాలు స్థానిక ఆదివాసుల తో భర్తీ చేసే జీవో నెంబర్ 3 ని ఏప్రిల్ 22 వ తారీఖున సుప్రీంకోర్టు కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. భారత రాజ్యాంగంలో ఉన్న ఐదవ షెడ్యూల్ ద్వారా సంక్రమించిన హక్కులు రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రివ్యూ పిటిషన్ వేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రభావం ఆదివాసీలపై ఉండడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఆర్డినెన్సు తీసుకురావాలని విశాఖ ఏజెన్సీ పాడేరు పర్యటించిన రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి JAC తీసుకువెళ్లడం జరిగింది.

అలాగే షెడ్యూల్ ప్రాంతాల్లో అన్ని రకాల రిజర్వేషన్లు 100% స్థానిక ఆదివాసీలకే కల్పించాలని, నూతనంగా పాడేరులో ఏర్పాటు చేయనున్న వైద్య కళాశాలలో ఉద్యోగ నియామకాలు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతోనే భర్తీ చేయాలని మంత్రిని కోరడం జరిగింది. మంత్రి స్పందిస్తూ జీవో నెంబర్ 3 రద్దు వల్ల ఆదివాసీలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వంతో చర్చించి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జేఏసీ కన్వీనర్ : రామారావు దొర, కోకన్వీనర్‌లు కూడా రాధాకృష్ణ ,సుబ్రమణ్యం, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడా సింహాద్రి, ప్రధాన కార్యదర్శి సోమెల , సింహాచలం, గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ పడల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామారావు, గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు సోనియా గంగరాజు, సురేష్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ అప్పన్న, అరకు మండలం జేఏసీ కన్వీనర్ చంద్రశేఖర్, చంటి, రాజబాబు, జే సూర్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.




**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, సంస్థాగత నిర్మాణ వ్యవహారాల ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధులు అందరికీ గురుతుల్యులు జీడీ కృష్ణమోహన్ సమక్షంలో దశ దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, సహచర అధికార ప్రతినిధులు అందరితో కలిసి పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ.**

# జూలై 1 నుంచి ఎం.ఎస్.ఎం.ఇల వర్గీకరణకు సంబంధించిన కొత్త నిబంధనలు అమలు చేయడానికి సిద్ధమౌతోన్న ఎం.ఎస్.ఎం.ఇ

***- ఇంతకుముందు ప్రకటించినట్టుగా ఎం.ఎస్.ఎం.ఇల వర్గీకరణకు సంబంధించి ఉన్నతస్థాయి సీలింగ్ ను పెంచడం జరిగింది.***

***- నూతన నిర్వచనం, నూతన ప్రాతిపదికను నోటిఫైడ్ చేయడం జరిగింది. ఇవి 2020 జూలై 1 వతేదీ నుంచి అమలులోకి వస్తాయి.***

***- కొత్త నిర్వచనం ప్రకారం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఎంటర్ ప్రైజెస్ ఏవైనాసరే వాటి టర్నోవర్‌లో ఎగుమతులను లెక్కించరు.***

న్యూఢిల్లీ : సవివరమైన మార్గదర్శకాలు, ఇతర వివరణలు, రెగ్యులేషన్లు వేరుగా విడుదల చేయడం జరుగుతుంది. ఎం.ఎస్.ఎం.ఇల కు సహాయం చేయడానికి ఛాంపియన్స్ పేరుతో సహాయ యంత్రాంగం ఏర్పాటు. దేశంలో ఎం.ఎస్.ఎం.ఇలకు సంబంధించి నిర్వచనం,ప్రాతిపదిక విషయంలో ప్రస్తుతం ఉన్ననిబంధనలను ఎగువకు సవరించి అమలు చేయడానికి వీలు కల్పిస్తూ ,సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఎంటర్‌ప్రైజెస్ మంత్రిత్వశాఖ (మినిస్ట్రీ ఆఫ్ ఎం.ఎస్.ఎం.ఇ) గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

కొత్త నిర్వచనం, దానికి సంబంధించిన ప్రాతిపదిక 2020 జూలై 1 నుంచి అమలులోకి వస్తుంది. ఎం.ఎస్.ఎం.ఇ డవలప్‌మెంట్ యాక్ట్ 2006లో అమలులోకి వచ్చిన 14 సంవత్సరాల తర్వాత ఎం.ఎస్.ఎం.ఇ నిర్వచనంలో సవరణలను 2020 మే 13న ప్రకటించిన ఆత్మనిర్భర భారత్ ప్యాకేజ్‌లో ప్రకటించారు.ఈ ప్రకటన ప్రకారం,సూక్ష్మ తయారీ, సేవల యూనిట్ల నిర్వచనాన్ని కోటి రూపాయల పెట్టుబడికి, 5 కోట్లరూపాయల టర్నోవర్‌కు పెంచారు. చిన్న యూనిట్ల పరిమితిని 10 కోట్ల రూపాయల పెట్టుబడి, 50 కోట్ల రూపాయల టర్నోవర్‌కు పెంచారు. అలాగే, మీడియం యూనిట్ల పరిమితిని 20 కోట్ల రూపాయల పెట్టుబడికి, 100 కోట్ల రూపాయల టర్నోవర్‌కు పెంచారు. భారత ప్రభుత్వం 01-06-2020న ఎం.ఎస్.ఎం.ఇ నిర్వచనాన్ని ఎగువకు సవరించాలని నిర్ణయించింది. మధ్యతరహా ఎంటర్ ప్రైజెస్‌లకు ప్రస్తుత పెట్టుబడి పరిమితిని రూ 50 కోట్లరూపాయలకు, టర్నోవర్‌ను 250 కోట్ల రూపాయలకు ప్రభుత్వం సవరించింది. ప్రస్తుత ఎం.ఎస్.ఎం.ఇల నిర్వచనానికి ప్రాతిపదిక 2006 నాటి ఎం.ఎస్.ఎం.ఇ.డి చట్టం ఆధారంగా రూపొందినది. ఇది తయారీ యూనిట్లకు, సేవల యూనిట్లకు వేరు వేరుగా ఉంది. ఇందులో ఆర్థిక పరిమితులకు సంబంధించి తక్కువ పరిమితులు నిర్దేశించి ఉన్నాయి. అప్పటినుంచి ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పులు వచ్చాయి. 2020 మే 13న ప్రభుత్వం ప్యాకేజ్ ప్రకటించిన తరువాత, ప్రకటించిన సవరణలు మార్కెట్, ధరవరలకు అనుగుణంగా లేవని ప్రభుత్వానికి పలు విజ్ఞాపనలు అందాయి. అందువల్ల దీనిని తిరిగి ఎగువకు సవరించాలని పలువురు కోరారు. ఈ విజ్ఞాపనలను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి తిరిగి మీడియం యూనిట్నుకుగల పరిమితిని పెంచాలని నిర్ణయించారు. మారిన కాలానికి, వాస్తవస్థితికి అనుగుణంగా దీనిని మార్చాలని నిర్ణయించారు. వాస్తవిక వర్గీకరణ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు , సులభతర వాణిజ్యాన్ని కల్పించేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. అలాగే తయారీ, సేవల యూనిట్లకు సంబంధించి కొత్త ఉమ్మడి వర్గీకరణ ఫార్ములాను నొటిఫై చేయడం జరిగింది. అందువల్ల ఇప్పుడు తయారీ, సేవల రంగానికి సంబంధించి ఎలాంటి మార్పు లేదు. టర్నోవర్ కు సంబంధించి కొత్త ప్రాతిపదికను చేర్చారు. నూతన నిర్వచనం ఎం.ఎస్.ఎం.ఇల ప్రగతికి, బలోపేతానికి మార్గం సుగమం చేస్తుందని మంత్రిత్వశాఖ అధికారులు తెలిపారు. ప్రత్యేకించి, ఎగుమతులను టర్నోవర్ లెక్కింపునుంచి మినహాయించే నిబంధన ఎం.ఎస్.ఎం.ఇలకు ప్రోత్సాహకరంగా ఉండడంతోపాటు , ఎం.ఎస్.ఎం.ఇ యూనిట్ ప్రయోజనాలు పోతాయన్న భయాలు ఏవీ లేకుండానే మరిన్ని ఎగుమతులు చేయడానికి ఇది ప్రోత్సాహం కల్పిస్తుంది.ఇది దేశ ఎగుమతులను మరింత పెంచడానికి, తద్వారా మరింత ప్రగతి, ఆర్థిక కార్యకలాపాలకు, ఉపాధి కల్పనకు దోహదపడుతుంది. సవివరమైన మార్గదర్శకాలు, మారిన నిర్వచనానికి అనుగుణంగా వర్గీకరణలో మార్పులకు సంబంధించిన వివరణలను ఎం.ఎస్.ఎం.ఇ మంత్రిత్వశాఖ వేరుగా విడుదల చేస్తుంది. ఎం.ఎస్.ఎం.ఇలకు, నూతన ఎంటర్ ప్రెన్యుయర్లకు మద్దతుగా ఛాంపియన్స్‌పేరుతో (www.champions.gov.in) గట్టి బలమైన మద్దతునిచ్చే యంత్రాంగాన్నిఏర్పాటు చేసినట్టు ఎం.ఎస్.ఎం.ఇ మంత్రిత్వశాఖ తెలిపింది.

దీనిని ఇటీవలే ప్రధానమంత్రి ప్రారంభించారు. ఆసక్తికల ఎంటర్ ప్రైజ్‌లు, ప్రజలు ఈ ఏర్పాటు ద్వారా ప్రయోజనం పొందవచ్చు, అలాగే తమ సందేహాలు, ఫిర్యాదులను వారికి తెలపవచ్చు. వీరు వాటిని అత్యధిక ప్రాధాన్యతతో పరిష్కరిస్తారు.

## అప్పన్న ఆలయంలో నేడు శ్రీ నృసింహ జయంతి ఉత్సవం



సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీ వరాహలక్ష్మీ నారసింహ స్వామి ఆలయం లో శ్రీ నృసింహ జయంతి మరియు శ్రీ నమ్మాళ్వార్ ఉత్సవం నేడు వైధికులు అధికారులు ఘనంగా నిర్వించనున్నారు ఉత్సవం పురష్కరించుకుని ఆలయంలో ఉదయం భాలబోగం మంగళా శాసనము అనంతరం మధ్యాహ్నం 3:30 గంటల కు ఆవకాశం జరిపించి ఆలయం కడిగించి 4 గం లకు ఆరాధన ప్రారంభించి సంప్రోక్షణ జరిపి శ్రీ నమ్మాళ్వార్ తిరునక్షత్రం సేవాకాలం శ్రీ నృసింహ ఆవిర్భావ ఘట్టం విన్నపం జరిపి రాజభోగం విశేష భోగములు రాత్రి అవసరము నివేదనలు జరిపించి మంగళా శాసనము చాత్తు మొరై మొదలగు వైధిక కార్యక్రమములు విశేషంగా జరప బడును అని ప్రతియేడు కృష్ణా పురం గోశాల లో జరిపే నృసింహ జయంతి వేడుకలు ఎదావిధగా జరపబడును అని లాక్ డౌన్ నేపథ్యంలో ఈ కార్యకరమానికి భక్తులను అనుమతించరని అధికారులు తెలియజేశారు

ఈ సందర్భంగా బుధవారం నాడు స్వాతీ హోమం ప్రత్యేక పూజలను వైధికులు ఘనంగా నిర్వహించారు




హిమాలయ పాద ప్రాంతమైన హృషీకేశ్ లో పరమ పవిత్రమైన చాతుర్మాస్య దీక్షలు చేపట్టినందుకు హృషీకేశ్ పయనమైన విశాఖ శ్రీ శారద పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారికీ విశాఖ విమానాశ్రయంలో కలసి స్వామి వారి ఆశీస్సులు అందుకొని వీడ్కోలు పలుకుతున్న స్వామి వారి శిష్య బృందం రొబ్బి నివాస్, డాక్టర్ బొగ్గు శ్రీను, దాసరి రాజు, డాక్టర్ ముగి శ్రీనివాస్, లాయర్ రామ్మోహన్, సనపల చిన్నబాబు, మధు, వంశీ, సాయి, ధోని తదితరులు

## 'నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్' సీఎండీగా వి.ఎన్.దత్ బాధ్యతలు స్వీకరణ



న్యూఢిల్లీ : 'నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్' (ఎన్ఎఫ్ఎల్) మార్కెటింగ్ డైరెక్టర్‌గా సేవలు అందిస్తున్న శ్రీ వీరేంద్రనాథ్ దత్... ఆ సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. మార్కెటింగ్ డైరెక్టర్‌గా ఆయన 2018 అక్టోబర్ నుంచి సంస్థలో కొనసాగుతున్నారు. ఎరువుల రంగంతోపాటు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో (సీపీఎస్ఈ) వి.ఎన్.దత్ కు 35 ఏళ్ల గొప్ప అనుభవం ఉంది. ఎన్ఎఫ్ఎల్‌కు రాకముందు గెయిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గానూ వి.ఎన్.దత్ పనిచేశారు. ఆ సంస్థ దేశవ్యాప్త మార్కెటింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించారు. పారిశ్రామిక వ్యూహాలు, ప్రణాళికలు, న్యాయ సలహాలనూ అందించారు. ముంబయికి చెందిన మహానగర్ గ్యాస్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్‌గానూ వి.ఎన్.దత్ సేవలు అందించారు. గెయిల్‌లో చేరకముందు, ఓఎన్‌జీసీలోనూ పదేళ్లపాటు పనిచేశారు. ఎన్ఎఫ్ఎల్ మార్కెటింగ్ డైరెక్టర్‌గా వి.ఎన్.దత్ ఘనతలు సాధించారు. 2017-18లో 43 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న సంస్థ ఎరువుల అమ్మకాలను 2019-20 నాటికి 57 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచారు. రెండేళ్లలోనే 32 శాతం వృద్ధిని చూపించారు. ఈ కాలంలో ఎరువుల రంగంలో, 'నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్' దేశవ్యాప్తంగా తనదైన ముద్రను వేసింది.



నాణ్యమైన బియ్యం పంపిణీ కోసం లబ్ధిదార్లకు ఉచితంగా ఇవ్వనున్న సంచి నమూనాను క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్‌కు చూపించిన సివిల్ సప్లయిస్ కమిషనర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ కోన శశిధర్.

## రైతులు గ్రామం విడిచి రానవసరం లేదు

### రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారామ్



శ్రీకాకుళం : జిల్లాలోని రైతులు విత్తనాల కోసం గ్రామాలను విడిచి రానవసరం లేదని, తమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలోనే విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం పొందూరు మండల మార్కెట్ యార్డులో రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం ముఖ్యఅతిథిగా పాల్గొని విత్తనాలను రైతులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ గతంలో మండల కేంద్రం వద్ద మాత్రమే విత్తనాలు పంపిణీ జరిగేదని, అన్ని గ్రామాల రైతులు ఓకే దగ్గరికు వచ్చి లైన్లో నిలబడి తెల్లవారి నుంచి సాయంత్రం వరకు ఉండే పరిస్థితి ఉండేదని గుర్తుచేసారు. ఇపుడు ఆ పరిస్థితి లేదని, ప్రతి గ్రామ సచివాలయం దగ్గర రైతు భరోసా కేంద్రంలోనే విత్తన పంపిణీ అవుతుందని, రైతులు ఎవరు గ్రామం విడిచి రావనవసరం లేదని ఆయన స్పష్టం చేసారు. వాలంటీర్ వ్యవస్థలో దేశంలో మిగతా రాష్ట్రాలకు రోల్ మోడల్ గా ఉన్నామని తెలిపారు.

వైద్య,ఆరోగ్య శాఖలో 9,712 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారని, వ్యవసాయ రంగంపై వినూత్నమైన ఆలోచన తో ముందుకు వెళ్లడం జరుగుతుందని సభాపతి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలుర క్రికెట్ సంఘం అధ్యక్షులు తమ్మినేని చిరంజీవి నాగ్ పప్పల వెంకటరమణ,సువ్వారి గాంధీ, కోంచాడ రమణమూర్తి, గాడు నాగరాజు, బాడాన సునీల్, లోలుగు కాంతరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం



పాడేరు : రానున్న రోజులలో విషజ్వరాల బారినపడి ఒక్క మరణం కూడా సంభవించ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరంలో మంత్రులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ధర్మాన కృష్ణదాస్ లతో కలిసి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారులు, వైద్య, పంచాయితీ తదితర శాఖల అధికారులతో ఏజెన్సీ ప్రాంతాలలో వైద్య సేవలు, ఆసుపత్రులలో మౌలిక వసతులు వైద్యాధికారులు, ఇతర సిబ్బంది, ఖాళీలు, మందుల లభ్యతల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ నాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజనుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎన్ని విమర్శలు వచ్చినా పాడేరులో కళాశాల ఏర్పాటుకు నిర్ణయించారని చెప్పారు. ప్రస్తుతం వాతావరణ సీజన్ లో వర్షాకాలం రాబోతోందని, కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తు సమయాన్ని వినియోగించుకుంటూ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజనులకు ఆరోగ్య భరోసా ఇచ్చేందుకే మంత్రులు ఉన్నతాధికారులు ఏజెన్సీ ప్రాంతానికి వచ్చి సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రస్తుతం సేవలందిస్తున్న ఆసుపత్రులు వైద్య సిబ్బంది టెస్టింగ్ ల్యాబ్లు మందులు తదితర వివరాలను గురించి అధికారులతో చర్చించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామా లు దూరదూరంగా ఉంటాయని కాబట్టి అవసరమైన చోట్ల ప్రాథమిక కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.16 వేల కోట్ల తో ఆసుపత్రులన్నింటినీ కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. పీహెచ్సీలకు టెండర్లు పిలవాలని రూ.2 కోట్లకు జాయింట్ కలెక్టర్లు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. కమ్యూనిటీ ఆసుపత్రిల స్థాయి పెంపు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 8వ తేదీ నాటికి 108, 104 వాహనాలు మొత్తం 1,005 ప్రతి మండలానికి పంపించడం జరుగుతుందన్నారు. వాహనాల కేటాయింపులో గిరిజన ప్రాంతాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. గిరిజన ప్రాంతాలలో రహదారుల ప్రాముఖ్యత పై ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ శాఖల మంత్రులతో చర్చించ నున్నట్లు తెలిపారు. దీనికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో పరిశుభ్రమైన త్రాగునీరు అందించడానికి ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సెక్రటేరియట్ పరిధిలో విలేజ్ క్లినిక్ లు పనిచేస్తాయని, శ్రీకాకుళం విశాఖపట్నం విజయనగరం తూర్పుగోదావరి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో గిరిజనుల కోసం సహాయ కేంద్రాలుగా ఎస్. టి. సెల్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని అన్ని పి.హెచ్.సి లు పూర్తిస్థాయిలో సేవలు అందించడానికి అధికారులు అవసరమైన సలహాలను ఇవ్వాలన్నారు. జిల్లాలో సి.ఎస్.ఆర్. నిధులను సమర్థవంతంగా వినియో గించు కోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి గిరిజనులకు వైద్య సేవలతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. పాడేరు లో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ 35 ఎకరాల స్థలంలోరూ.400 కోట్లతో వైద్య కళాశాల ఏర్పాటు చేయడం వలన గిరిజనులు అందరికీ మంచి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, వైద్యవిద్య కూడా గిరిజనుల దగ్గరకు వస్తుందని చెప్పారు. పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీజన్ కు ముందుగానే వైద్య సేవలపై సమీక్ష నిర్వహించడం మంచి ఫలితాలనిస్తుంది అన్నారు. కళాశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పాడేరులో సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ ను పునరుద్ధరించాలని కోరారు.

ఈ సమావేశంలో అరకు ఎంపీ జి.మాధవి, అరకు శాసనసభ్యుడు శెట్టి పాల్గుణ, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు నేషనల్ హెల్త్ మిషన్ కమిషనర్ కే. భాస్కర్, జీవీఎంసీ కమిషనర్ జి సృజన పాడేరు ఐ.టి.డి.ఎ పి ఓ ఎస్. వెంకటేశ్వర్ మూడు జిల్లాల జాయింట్ కలెక్టర్లు సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏల పీవో లు



పాడేరు గ్రామం తలారిసింగి ఏరియాలో వైద్యకళాశాల స్థల పరిశీలన చేస్తున్న మంత్రులు, వైద్యాధికారులు






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com